ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం, ఆగష్టు 19, 2025 | సంపుటి - 21 | సంచిక 335 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




వివరాలు 2లో..

## లిక్కర్ కేసు పెద్ద ఫ్రాడ్ కేసు

### మిథున్ రెడ్డితో వైకాపా నేతల ములాఖత్

**రాజమండ్రి, (నినాదం):** సీఎం చంద్రబాబు బాగానే ఉంటారు.. భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరిస్తూ కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో ఇవాళ అనంతపురం వైసీపీ నేతలు ములాఖాత్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సుగాసి బాల సుబ్రమణ్యం.. మిథున్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపుతో అరెస్టు చేసినా మిథున్ రెడ్డి జైల్లో

## కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

### రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు



వివరాలు 2లో..

*అమరావతి (నినాదం):* *ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పది శాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు.*

## సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### అధికారులతో సమీక్షించిన టిటిడి ఇవో



వివరాలు 2లో..

**అమరావతి (నినాదం): తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు బరహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. సమీక్షలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ**

## మాజీమంత్రి కాకాణికి షరతులతో కూడిన బెయిల్

### తెలుగు రాష్ట్రాలు దాటి వెళ్లరాదని హైకోర్టు ఆంక్షలు




వివరాలు 2లో..

**అమరావతి (నినాదం):** మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో కాకాణి రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది.

## కూకట్‌పల్లిలో దారుణ హత్య

### ఒంటరి బాలికను హత్య చేసిన దుండగులు



వివరాలు 2లో..

హైదరాబాద్, (నినాదం): కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు.

# విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

### అదేపనిగా సొంత పత్రిక, ఛానళ్లలో తప్పుడు వార్తలు

### వీటిని ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలి - అర్హులైన వారికే నామినేటెడ్ పదవుల పంపిణీ



2లో..

*నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో వైసిపి నేతలుఅసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఖండిరచాలని అన్నారు. మం త్రులు, ఎంపీలు, ఎమ్మె ల్యేలు, ఎమ్మె ల్సీలు, తెదేపా నేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.*

అమరావతి (నినాదం):

ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండిరచాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు.రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరో సారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిరదని ఓ సారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండిరచాలి.

## ఢిల్లీలో బిజీ బిజీగా మంత్రి లోకేష్

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు వినతి
- బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం
- వివిధ రోడ్డు ప్రాజెక్టులపై నితిన్ గడ్కరీతో చర్చలు



వివరాలు 2లో..

**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం–2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు.

## కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

### 2027 నాటికి సాకారమయ్యేలా కృషి

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



2

*2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఛాంపియన్స్ కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ (ఐటీ శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.*

**హైదరాబాద్, (నినాదం):** ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ' ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ

## పి-4లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలు

### వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌ల అంగీకారం

### అభినందించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ




2

## కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు

### రోడ్డుపైనే బైఠాయించిన నిరసన





## బంగాళాఖాతంలో అల్పపీడనం

**బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.. ఇక, వాయుగుండం ఎఫెక్ట్‌తో ఉత్తరాంధ్రవ్యాప్తంగా కుండపోత వర్షం కురుస్తోంది..**

2

### పలు జిల్లాల్లో జోరుగా కురుస్తున్న వర్షాలు

### చెరువులను తలపిస్తున్న రహదారులు

### రైళ్ల రాకపోకలు క్రమబద్ధీకరణ

**విశాఖపట్నం, (నినాదం):** ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. అల్పపీడన ప్రభావంతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో విస్తారంగా వర్షం కురుస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అత్యధికంగా 16.1 సెం.మీ వర్షపాతం నమోదైంది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 15.5 సెం.మీ, మాడుగుల, కె.కోటపాడులో 15 సెం.మీ.

## వైకాపా పాలనలో నీటిపారుదల నిర్వీర్యం

### అసత్య ప్రచారాలపై మండిపడ్డ నిమ్మల





**భీమవరం, (నినాదం):** రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్‌కు గండి పడిరది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతాయని అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో

▸▸వివరాలు 2లో

## మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

### ఉచితబస్సుతో మహిళల్లో ఆనందం

### దీనిని కూడా ఓర్వలేని వ్యక్తి జగన్

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**అమరావతి (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడిరచారు. మహిళలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లగలుగుతున్నారని అన్నారు. అమరావతిలో జరిగిన మీడియాతో మాట్లాడుతూ, రోజుకు 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సేవలు వినియోగించుకుంటు న్నారని అన్నారు. మహిళలు ఈ పథకం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం

▸▸వివరాలు 2లో





## చేనేతలపై జిఎస్టీని ఎత్తేయండి

### జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం - ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్,(నినాదం):** చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్త కళల పరిశ్రమకు ఊపిరిలాంటి

▸▸వివరాలు 2లో



## ఇదో చెత్త సర్కార్

### ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం





**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన

▸▸వివరాలు 2లో

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

### బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు

### రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

### బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

### పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం

**హైదరాబాద్, (నినాదం):** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.



2

## కూకట్‌పల్లిలో దారుణ హత్య

కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ–న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు–ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు– అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు– సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడిరచారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుదని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడిరచారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుదని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

### వైకాపా పాలనలో
## నీటిపారుదల నిర్వీర్యం

మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2019–24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు–పరిపాలన అనుమతి ఇచ్చి –టె–ండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీ–ఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు–భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు– విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశామని నిమ్మల వివరించారు.

### సెప్టెంబర్ 24 నుంచి
## శ్రీవారి బ్రహ్మోత్సవాలు

హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండిరచకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సిఎం సూచించారు. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టు–కుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం అని అన్నారు. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలని చంద్రబాబు అన్నారు.

## కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం, (నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.. తాడిపత్రి ఎంట్రీకి బ్రేక్ వేశారు పోలీసులు.. హైకోర్టు ఆదేశాలతో ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని నారాయణరెడ్డి పల్లె వద్ద అడ్డుకున్నారు. దీంతో, రోడ్డుపై బైఠాయించారు పెద్దారెడ్డి.. దాదాపు 4 గంటలుగా నారాయణరెడ్డి పల్లె వద్ద రోడ్డుపై బైఠాయించారు. అయితే, తాడిపత్రి వైపు వెళ్లకుండా బారికేట్స్ ఏర్పాటు– చేసిన పోలీసులు.. భారీగా మోహరించారు.. కానీ, పెద్దారెడ్డి వచ్చే సమయంలోనే తాడిపత్రిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. దీంతో, ఉద్రిక్త వాతావారణం ఏర్పడిరది.. అయితే, తనను తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చేంత వరకు రోడ్డుపైనే బైఠాయిస్తాను కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు . హైకోర్టు తీర్పు వల్లే 14 నెలల తర్వాత తాడిపత్రికి వెళ్తున్నాను.. కానీ, హైకోర్టు ఆదేశాలను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను. వైసీపీ శ్రేణులు సమన్వయం పాటించాలి.. నన్ను కలిసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావద్దు అని విజ్ఞప్తి చేశారు.. అసలు నేను తాడిపత్రి వెళ్తేనే లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తుందా? అవతలి వ్యక్తులు ఉంటే రాదా? అని ప్రశ్నించారు.. అసలు జేసీ చెప్పినట్టే పోలీసులు వింటున్నారంటూ దుయ్యబట్టారు.. నన్ను పోలీసులు అడ్డుకున్నారు.. శాంతి భద్రతల సమస్య ఏదైనా ఉంటే పోలీసులు చూసుకోవాలి.. కానీ, నన్ను అడ్డుకోవడం దేనికి అని ప్రశ్నించారు..

# ఢిల్లీలో బిజీ బిజీగా మంత్రి లోకేష్



ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడిరచారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు – మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు–రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ – అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ – గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ – 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ౹ `లపై ఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ–, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు – ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ–గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు – ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు – చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ–కోసం కుప్పం–హోసూరు – బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్

అథారిటీ– (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ– కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ –టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

చొప్పున వర్షపాతం నమోదైంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పంట పొలాలు నీటమునిగి నష్టపోయామని రైతులు వాపోతున్నారు. విజయనగరం జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో అధిక వర్షపాతం నమోదైంది. వంగర, మెరకముడిదాం, దత్తిరాజేరు, గజపతినగరం, గుర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. బాడంగి, వేపాడ, లక్కవరపు కోట, కొత్తవలస, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భోగాపురం విమానాశ్రయ నిర్మిత ప్రాంతంలోని లోతట్టు– ప్రాంతాల నుంచి వర్షపునీరు రావడంతో తూడెం, చినకొలువాడ, పెదకొలువాడ, బైరెడ్డిపాలెం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఓడరేవు ప్రాంతమంతా వర్షం నీరు నిండి.. చేపల వ్యాపారులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి, అనంతవరం, తదితర ప్రాంతాల్లో వర్షాలకు వరినాట్లు– నీట మునిగాయి. రెండు వారాల క్రితమే నాట్లు– వేశామని రైతులు చెబుతున్నారు. పొలాల పైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. మరికొందరు నాట్లు– వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోనూ వర్షం విస్తారంగా కురుస్తోంది. తొండంగి మండలంలో అత్యధికంగా 55.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గొల్లప్రోలు మండలంలోని సుద్దగడ్డ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు–చేసుకోగా.. అది నీట మునగడంతో కొత్త వంతెనపై ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. గొల్లప్రోలు మండలంలో దాదాపు 1000 ఎకరాలు ముంపునకు గురైంది. గడచిన 24 గంటల్లో విశాఖలోని కాపులుప్పాడలో 15.3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది..

విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలెర్ట్ జారీ అయ్యింది.. నేడు పలు ప్రాంతా ల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్య అవకాశం ఉండగా.. తీరం వెంబడి ఈదురు గాలుల ప్రభావం కొనసాగుతోం.. కోస్తా తీరం వెంబడి పోర్టులకు మూడవ నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.. వాయుగుండం ఎఫెక్ట్‌తో అప్రమత్తమైన తూర్పు కోస్తా రైల్వే శాఖ.. కేకే లైన్‌లో పలు రైళ్లు దారి మళ్లించింది.. మరికొన్ని రైళ్లు రద్దు చేసినట్టు ప్రకటించారు.. మరోవైపు, అరకు పర్యాటక రైలు ఇవాళ, రేపు రద్దు చేసినట్టు– అధికారులు ప్రకటించారు.. ఇక, దారి మళ్లిన రైళ్లను పరిశీలిస్తే.. 18515 విశాఖ – కిరం డోల్ నైట్ ఎక్స్‌ప్రెస్‌ను దారిమళ్లించారు.. ఇప్పటికే అరకు చేరుకున్న 58501 విశాఖ – కిరండోల్ రైలును వెనక్కి రప్పిస్తున్నారు అధికారులు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

ప్రమాణాలతో ఏఐ సిటీ–, ఏఐ యూనివర్సిటీ–, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు–లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాల్రకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ౹ `లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు– ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ– సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

### కేంద్రం నిధులు సకాలంలో అందేలా చర్యలు - అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్: గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు– మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు. అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని

తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలా షాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడిరచారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ– చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు–గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండిరగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు– నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

## ఇదో చెత్త సర్కార్

రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు–దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతొ పాటు ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటి–కైనా మార్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు.

## మాజీమంత్రి కాకాణికి షరతలుతో బెయిల్

ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ–12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

## లిక్కర్ కేసు పెద్ద ఫ్రాడ్ కేసు

చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు బానే ఉంటారనీ, భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చారు.. మరోవైపు, రాజధాని అమరావతి ఇప్పుడు గోదావరిలా మారిందని.. మరో రెండేళ్లలో అమరావతిలో పులస చేపలు కూడా లభిస్తాయనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మాజీ సీఎం జగన్ జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై కేతిరెడ్డి స్పందిస్తూ.... జాతీయ జెండా ఎగరవేస్తేనో, చాక్లెట్లు– పంచితేనో దేశభక్తి ఉన్నట్లు కాదనీ, దేశం యొక్క సమగ్రతకు, ఐక్యతకు పోరాడితే దేశభక్తి అవుతుందని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న నాటకంలో పోలీసులు పావులు అవుతున్నారు.. రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలు అవుతుందో స్పష్టం కావడం లేదన్నారు.. ఇవాళ ఏ విత్తనమేస్తే రేపు వాటి రుచి మీరు కూడా చూడాల్సి ఉంటుందన్నారు.. ప్రజాస్వామ్యాన్ని కోర్టులను గౌరవించాలని సూచించారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.. ఇక, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి.. లిక్కర్ స్కామ్ అనేది చంద్రబాబు కట్టు కథ అని కొట్టిపారేశారు.. వైసీపీ నేతలను మానసికంగా వేధించే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. పార్టీని బలహీనపరచడానికి అక్రమ అరెస్టులు జరుపుతున్నారు.. నియోజకవర్గంలో బలమైన వైసీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. జైల్లో మిథున్ రెడ్డికి సరైన సదుపాయాలు కల్పించడం లేదు.. కోర్టు ఉత్తర్వులున్నా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకుండా నిలుపు చేస్తున్నారు.. చట్టం పట్ల లోకేష్ కు ఎటు–వంటి ఆలోచన ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు.. కడిగిన ముత్యం మాదిరిగా వైసీపీ నేతలంతా బయటకు వస్తారని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

## పి-4లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలు

విజయవాడ: సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ ప్రతిరోజూ ఎంతోమందితో పాటు–ఎన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. తాజాగా సోమవారం వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (విజయవాడ సెంటర్) వరుసగా 500 బంగారు కుటుంబాలు, 74 బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేస్తామంటూ పీ4తో చేతులు కలిపాయి. ఈ మేరకు సంస్థల ప్రతినిధులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ఆసక్తిని తెలియజేస్తూ ప్రమాణ పత్రాలు అందించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి శూన్య పేదరికం కీలకమని.. సమాజంలో పేదరికం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఆవిష్కృతమైన పీ4లో భాగస్వాములైనందుకు వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు– తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6,102 మంది మార్గదర్శులు 53,370 బంగారు కుటు–ంబాలను దత్తత తీసుకున్నట్లు– కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడిరచారు. ప్రియా జైన్, స్తుతి జైన్, యష్మీ జైన్ తదితరులతో పాటు– బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ ఛైర్మన్ జె.వెంకటేశ్వరరావు, సభ్యులు ఎన్‌టీ– వెంకటేశ్వరరావు, బి.రాఘవరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.నరేంద్ర తదితరులు భాగస్వాములయ్యారు.

**NAME CHANGE**

Old Name.jadu. Sheshanth. New. Name jadu. shashank S/0. jadu.Rajukumar. M/0. Maheshwari. Indira Nagar. Alwal

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST AT MALKAJGIRI**

O.S. NO. 305 of 2023

**Between:**
Sree Rama Venkata Vinod Kumar and others ...**Plaintiff**
And
Md Irfan & another ...**Defendants**

To
Smt S Saroja, W/o.S.Venkatesh-warlu, Age: 64 years, Occ: House-wife, R/o.H.No.43-265/1, Hanuman Nagar, Moula-Ali, Medchal-Malkajgiri District-500040

Please take notice that the above named plaintiff have filed a suit against you and others seeking perpectual Injunction , as such the Hon'ble Court was pleased to issue notice to **Defendant No.2** by way of paper publication and posted the matter on **02-09-2025** for appearance, therefore **Defendant No.2** are hereby informed to appear on the said date either in person or through your counsel before the Hon'ble Court at 10:30 a.m., failing which the matter will be adjudicated on merits without your presence.

**//By Order of the Court//**
**Joseph David** *(TS1846/2006)*
**G.Parameshwari**
**P.Manoj Kumar**
**Advocates& Associates**
Office at # 37-113, Plot No.159, Anusree Residency, Flat No.201& 202, Sree Colony, Neredmet - 500056, Malkajgiri District, State of Telangana, Phone: 93930-61119, 94930-61119

## హనుమంతుని చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి మంత్రం

**త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి**

**ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన**



చేవెళ్ల ఆగస్టు 18( నినాదం): హనుమంతుని చరిత్ర స్ఫూర్తిదా యకమని త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీఅర్ స్వామి ఆశ్రీకర్తలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి యాగశాలలో పూర్ణాహుతి తో ముగింపు కార్యక్రమం జరిపారు. త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హనుమంతుని గుడి లేని ఊరు ఉండదు ప్రతి ఊర్లో హనుమంతుని రూపంలో యువకులంతా హనుమంతుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లి దేశ రక్షణ కోసం ధర్మ రక్షణ కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మంత్రుల ఎమ్మెల్యేలు పాల్గొని ఆశీర్వాదం పొందారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు 35 పైగా హనుమాన్ మాలధారణ ధరించి స్వామివారికి సేవలను అందించారు. అనంతరం తంగడపల్లిలో అన్నదాన ప్రభు ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనసూ సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగి రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, చంద్రయ్య గౌడ్, గోపాల్ రెడ్డి, మల్లవార రవీందర్ గౌడ్ అన్నదాన ప్రభు ఎలిగేటి సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ పాల్గొన్నారు.

**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ- 680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి ఇతర విషయాలతో పాటు నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు సదరు రుణగ్రహీతలకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీస్ పంపిన తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | కాశీపాక సునీత, కాశీపాక బాపు / MLAP0109005437/ కరీంనగర్ | తెలంగాణ, పిన్ కోడ్ 505214, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం గోదావరిఖని, జనగాం శివారు తిలక్‌నగర్ వద్ద గల 150.55 చ.గ.లు విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఇ.నెం. 13-2-47 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దారి, పడమర: రోడ్డు, దక్షిణం: ఇతరుల ఖాళీ భూమి, ఉత్తరం: రామంచ రాములు యొక్క ఇ.నెం. 13-2-46. | 14-07-2025 | 16-07-2025 & Rs.444040/- |
| 2 | దివాన్ వెంకటేశ్వర్, దివాన్ హరీష్, జనార్ధన్ గోపినాథ్ / NLAP0111007987/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-503217, నిజామాబాద్ జిల్లా, బాల్కొండ మండలం మరియు గ్రామం, జి.పి. నెం. 1-43/3 (భాగము) వద్ద 60'-0"x114'-0"= 6840 చ.అ.లు లేదా 760.00 చ.గ.లు లేదా 636.12 చ.మీ.ల మొత్తం స్థల విస్తీర్ణము గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రయదారు ఖాళీ స్థలం, పడమర: షేక్ వాహబ్ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: హిల్లక్, ఉత్తరం: 21'-0" వెడల్పు రోడ్డు. | 14-07-2025 | 16-07-2025 & Rs.862459/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 19.08.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
అధీకృత అధికారి చిరునామా: ఇం.నెం. 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్, వైరా రోడ్, ఖమ్మం-507002.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **18.08.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1) **షేక్ షఫియా, తండ్రి: తాజుద్దీన్,** వయస్సు: 28 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 8-12, పెద్దతాండ, ఖమ్మం (జిల్లా) (లేదా) వరంగల్ క్రాస్ రోడ్, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9701900665 **...రుణగ్రహీత నెం. 1, (2) షేక్ తాజుద్దీన్ తండ్రి షరీఫుద్దీన్,** వయస్సు: 34 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 8-12, పెద్దతాండ, ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507003, సెల్ నెం. 9701900665 **...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1. (3) షేక్ సిరాజుద్దీన్, తండ్రి: షరీఫుద్దీన్,** వయస్సు: 39 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 8-12, పెద్దతాండ, ఖమ్మం, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9505068057, 9666089860 **....సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 2. (4) షేక్ ఖాజా మహిసుద్దీన్, తండ్రి: షరీఫుద్దీన్,** వయస్సు: 37 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 8-12, పెద్దతాండ, ఖమ్మం, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507003, సెల్ నెం: 9505068057 **...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 3. (5) షేక్ మీరాబీ, భర్త: షరీఫుద్దీన్,** వయస్సు: 54 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 8-12, పెద్దతాండ, ఖమ్మం, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507003, సెల్ నెం: 9032900665 **...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 4. (6) జిరిపురపు భాస్కర్ రావు, తండ్రి: కొండల రావు,** వయస్సు: 49 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 1-137, నాయుడుపేట, పెద్దతాండ, ఖమ్మం రూరల్, గాంధీ చౌక్, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9291693398 **...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 5.** | రూ. 60,18,257/- (రూపాయలు అరవై లక్షల పద్దెనిమిది వేల రెండు వందల యాభై ఏడు మాత్రమే) |

**KHMMATF2401310002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **దాక్యుమెంట్ నెం. 384/2024తో షేక్ తాజ్@తాజుద్దీన్.** ఖమ్మం జిల్లా & ఎస్ఆర్ఓ ఖమ్మం రూరల్ (ఇంతకుముందు కుసుమంచి), ఖమ్మం రూరల్ మం॥, యేదులాపురం రెవెన్యూ గ్రా॥ వద్ద సర్వే నెం. 179/ఎ1/ఎఎలలో 605.00 చ॥గ॥లు దానికి సమానమైన 508.84 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలంలోని గృహము ఇం.నెం. 9-1/4 యావదాస్తి. **సరిహద్దులు (2951.77 చ॥అ॥లు): తూర్పు వైపు:** సీతారాములు యొక్క ఖాళీ ప్రదేశం,**పడమర వైపు:** గ్రామపంచాయతీ రోడ్డు, **ఉత్తరం వైపు:** బానోత్ చక్రం యొక్క ఖాళీ ప్రదేశం, **దక్షిణం వైపు:** అమ్మకందారు యొక్క ఖాళీ ప్రదేశం.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: ఖమ్మం — సం/- అధీకృత అధికారి,
తేది: 18.08.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,

# అతలాకుతలం..

**భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు**
**ఉధృతంగా గోదావరి, ప్రాణహిత**
**ఉప్పొంగిన వాగులు, వంకలు...**
**ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు**
**అస్తవ్యస్తమైన రవాణా వ్యవస్థ...**
**రాకపోకలకు అంతరాయం**







జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం): భారీ వర్షాలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. రెండు మూడు రోజులుగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. సోమవారం పొద్దంతా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భారీ వర్షాలతో రెండు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. గోదావరినదితో పాటు వాగులు వంకల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది. అనేక ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తుం డటంతో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. మేడిగడ్డ ప్రాజెక్టు పరిధిలోని అన్నారం బరాజ్ గేట్లు పూర్తిగా ఎత్తివేసి ఉండడంతో ఎగువ నుంచి వస్తున్న వరదనీటిని దిగువకు వదిలేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ఓసీల్లోకి నీరు ఉత్పత్తి నిలిచిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓసీపీల్లోకి వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు రోజుకు రూ.2కోట్లకు పైగానే నష్టం జరుగుతోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

**ఉప్పొంగుతున్న వాగులు...**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా ల్లోని పలు మండలాల్లో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహాముత్తారం మండలం పెగడపల్లి వద్ద పెద్దవాగు, కోనం పేట అలుగు వాగు పొంగి ప్రవహించడంతో కాటారం, మేడారం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలోని మంగపేట, వెంకటాపూర్, ఏటూరు నాగారం మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. గ్రామాలలోని ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మేడారం జంపన్నవాగు పొంగి ప్రవహిస్తోంది. విస్తారంగా కురుస్తున్న వర్షాలు రెండు జిల్లాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి.

**పత్తి పంటకు నష్టం**

జయశంకర్ భూపాలపల్లి ములుగు జిల్లాల్లో ఏడాది ఖరీఫ్ లో రైతులు అత్యధికంగా పత్తి పంటను సాగు చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వందలాది ఎకరాల్లో పత్తి పంట నీట మునిగింది. పత్తి చేలలో వర్షపు నీరు చేరి పంట దెబ్బతింటుంది. పత్తి మొక్కలు జాలువారి ఆకులు రాల్చే ప్రమాదం ఉందని రైతులు లబోదిబోమంటున్నారు. పత్తి పంటలో నీరు నిలువ ఉండడంతో పంట దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు.

## షీ టీం ఎస్సైగా మల్లేష్ బాధ్యతలు స్వీకరణ



కోదాడ,ఆగస్టు 18 (నినాదం): కోదాడ సబ్ డివిజన్ షీ టీం ఎస్ఐగా వి.మల్లేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ... మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. 87125 82080లో సంప్రదించగలరని కోరారు.

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**
**బోయిన్‌పల్లి బ్రాంచ్,**
నెం. 155, సిఖ్ రోడ్, సెక్టార్ 'సి', మనోవికాస్ నగర్, సికింద్రాబాద్-500009. ఫోన్:040 23465129, 23465130, ఇ-మెయిల్: boinpa@bankofbaroda.com

**రుణగ్రహీతకు నోటీసు**
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)

**దిగువవారికి: మెస్సర్స్ బయో-టెక్ మెడికేమెంట్స్ భాగస్వాములు: శ్రీ గద్దె దినేష్ కుమార్ మరియు శ్రీమతి గద్దె హేమ,** సర్వే 2 3 647 సి 17, ప్రేమ్ నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500013.
**సర్/మేడమ్,**
**విషయము: మా బ్రాంచ్ వద్ద మీరు పొందిన రుణ సదుపాయముల గురించి.**

1. ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం రూ. 78.00 లక్షలకు మంజూరు నిబంధనలు మరియు వివిధ రుణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ **తేది: 22.08.2022** న మేము రిఫర్ చేస్తున్నాము. పై మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. నగదు క్రెడిట్ సదుపాయ ఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి. (మొత్తం రూ.లలో)

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి | వడ్డీ రేటు | 01.05.2025 నాటికి బకాయి మొత్తం (01.05.2025 వరకు వడ్డీతో కలుపుకొని) |
|---|---|---|---|
| Over Draft - 24730500000130 | 78,00,000/- | ప్రస్తుతం సంవత్సరానికి @15.65% | 80,10,010.06 |
| మొత్తం | 78,00,000/- | | 80,10,010.06 |

**భద్రతా ఒప్పందం క్రింద గల సెక్యూరిటీల సంక్షిప్త వివరణ: ప్రాథమిక: ఆస్తి వివరణ:** శ్రీమతి గద్దె హేమ భర్త శ్రీ గద్దె దినేష్ కుమార్ కు చెంది యుండి తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ గ్రా॥, రామకృష్ణ నగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 82 & 83లలోని 200 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 109లోని నివాస భవనము గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులలోని ఇం.నెం. 10-100/5/8 **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 110, దక్షిణం: ప్లాట్ నెం. 108, తూర్పు: ప్లాట్ నెం. 106, పడమర: 35 అడుగుల రోడ్డు.

2. తేది: 17.06.2025 నాటి రుణ ఒప్పందం ప్రకారం పత్రంలో మీ బకాయి **రూ. 78,00,000/-**మేరకు బ్యాంక్‌కి మీ బాధ్యతను అంగీకరించారు.
3. మీకు తెలిసినట్లుగా, మీరు పైన పేర్కొన్న రుణాలపై వడ్డీ చెల్లింపులో 31.03.2025తో ముగిసిన త్రైమాసికానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడములో విఫలమైనారు. 03.31.2025 మరియు ఆ తర్వాత చెల్లింపు విఫలమైన క్రెడిట్/ఓవర్ డ్రాఫ్ట్ నగదుపై వాయిదాలు/వడ్డీ కూడా మీరు చెల్లించడములో విఫలమైనారు.

(4) మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **30.04.2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.** పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరియు దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
(5) పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన రుణ సదుపాయాలకు సంబంధించి మీ రుణ బాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద **ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా** పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం **రూ. 80,10,010.06 (రూపాయలు ఎనభై లక్షల పది వేల పది మరియు పైసలు ఆరు మాత్రమే) + 02.05.2025 నుండి వడ్డీ మరియు వర్తించే ఇతర ఛార్జీలు** మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
(6) పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
(7) సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫర్ చేసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
(8) మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
(9) ఈ డిమాండ్ నోటీసు నిష్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన రుణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు, వాటిలో మాకు రావాల్సిన మొత్తాలకు సంబంధించి మరిన్ని డిమాండ్లు చేసే హక్కు కూడా ఉంటుందని గమనించగలరు.

**హామీదారుకు నోటీసు**
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)

**దిగువవారికి:**
**శ్రీ గద్దె దినేష్ కుమార్,** ఫ్లాట్ నెం. 301, 3వ అంతస్తు, "ట్రాన్స్‌కన్స్", ఇంటి నెం. 10-22/301, బ్లాక్ నెం. 10/1, తాజ్‌మహల్ సాయి నగర్, పీర్జాదిగూడ గ్రా॥, హైదరాబాద్.
**డియర్ సర్,**
**విషయము: మెస్సర్స్ బయో-టెక్ మెడికేమెంట్స్ కు మంజూరు చేయబడిన క్రెడిట్ సదుపాయములకు మీ హామీ గురించి.**

1. మీకు తెలిసినట్లుగా, **23.08.2022** తేదీలో ఇచ్చిన హామీ ప్రకారం, సదరు హామీ డాక్యుమెంట్‌లో మరింత స్పష్టముగా పేర్కొన్న విధముగా **రూ. 78,00,000/-** మరియు దానిపై వడ్డీతో కలిపి క్రెడిట్ పరిమితి కొరకు మీరు **మెస్సర్స్ బయో-టెక్ మెడికేమెంట్స్** ద్వారా మాకు చెల్లించవలసిన లేదా వెచ్చించిన అన్ని డబ్బుల డిమాండ్‌పై చెల్లింపు చేయుటకు మరియు ఆ తరువాత ఏ సమయములోనైన రుణ బాధ్యతలను విడిపించుకొనుటకు మీరు హామీగా ఉన్నారు. మీరు బాధ్యతను సెక్యూర్ చేయుటకు మీరు మాకు ఈ క్రింద సెక్యూరిటీలను కూడా అందించారు.
ఏమీలేవు
2. రుణగ్రహీత తన బాధ్యతల చెల్లింపుతో విఫలమైనారు మరియు తత్ఫలితంగా అతని ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. మేము పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్‌లు పంపినప్పటికీ రుణగ్రహీత వాటిపై వడ్డీతో సహా గడువు ముగిసిన రుణాలను తిరిగి చెల్లించలేదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతకు మేము పంపిన **02.05.2025న** నాటి నోటీసు కాపీని జతచేయబడింది. కాని రుణగ్రహీత విఫలమైనారు, రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనందున గ్యారెంటీ పరంగా మీరు మాకు చెల్లించవలసిన రుణం/క్రెడిట్ సౌకర్యాల బకాయి మొత్తాన్ని **రూ. 80,10,010.06 (రూపాయలు ఎనభై లక్షల పది వేల పది మరియు పైసలు ఆరు మాత్రమే)** మరియు **02.05.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని మేము ఇందుమూలంగా మీకు తెలియజేయుచున్నాము** మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మీకు తెలియజేసిన సదరు మొత్తాన్ని చెల్లించాలని కోరుతున్నాము. రుణగ్రహీతకు పంపిన **02.05.2025** నాటి నోటీసులోని పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ జమచేయబడుతూ ఉంటుందని గమనించగలరు (కాపీ జతపరచబడింది).
3. రుణగ్రహీత రుణాలు మరియు అడ్వాన్సుల చెల్లింపుకు మీ హామీ బాధ్యతలను నెరవేర్చేందుకు మీరు అందించిన సెక్యూరిటీలకు సంబంధించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద 60 రోజుల నోటీసుగా ఈ నోటీసు పరిగణించబడుతుందని మేము మీకు తెలియజేస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైతే, పేర్కొన్న సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (4) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైన హక్కులను వినియోగించుకోవడానికి మేము హక్కును కలిగి ఉంటామని మేము మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నాము. దీనిని గమనించగలరు.

తేది: 13.08.2025 — (లేకుముదు ప్రతిమ)
ప్రదేశం: హైదరాబాద్ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ**

**మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు**





ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం): ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్, డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు. ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు.ఇందులో 150 ద్విచక వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు. ఈ తనికీలలో సి ఐ లు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం) : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అన్యాయం, దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రజల హక్కుల సాధన కోసం పోరాడిన ధీశాలి సర్వాయి పాపన్న ను కలెక్టర్ స్మరించుకున్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, హక్కుల సాధనలో పాపన్న గౌడ్ చూపిన ధైర్యం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, కుల సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మందుపాతర పేలి జవాన్ మృతి

**మరో ముగ్గురు జవాన్లకు గాయాలు**

**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో ఘటన**





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం): గాలింపు చర్యల కోసం వచ్చే జవాన్లు లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర ( ప్రెషర్ ఐఈడీ) పేలి ఒక జవాన్ మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో జరిగింది. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆ ప్రాంతంలో నక్సల్స్ కదలికలు ఉన్నట్లుగా నిఘావర్గాలు అందించిన సమాచారంతో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) బృందం వెళ్ళి ఆదివారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించింది. సోమవారం ఉదయం భోపాల్‌పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఉల్లూర్ లోయలోని చిల్లా మార్కా గ్రామం సమీపంలో డిఆర్‌జి బృందం గాలిస్తుండగా నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈడీ (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) పేలి డిఆర్‌జి జవాన్ దినేష్ నాగ్ అక్కడి కక్కడే మరణించగా, మరో ముగ్గు రు జవాన్లు పాయ్‌కు హేమ్లా, భరత్ తివార్, ముంద్రు రామ్ కోవాసి గాయపడ్డారు. గాయపడిన జవాన్లను వెంటనే భోపాల్ పట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం బీజాపూర్ తరలించారు గాయపడిన ముగ్గురు జవాన్ల పరిస్థితి సాధారణంగానే ఉందని, వారి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర యాదవ్ తెలిపారు. పేలుడు సంఘటన తర్వాత భద్రతా దళాలు ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ ముమ్మరం చేశాయి.



ఐఈడీ పేలుడులో మృతిచెందిన డీఆర్‌జి జవాన్ దినేష్ నాగ్ (ఫైల్)

## యూరియా సరఫరా సమస్య లేకుండా చూడాలి

**నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**






నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం): సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరా బాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి సంబంధిత శాఖల అధికా రులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లా డుతూ రైతాంగానికి ఎక్కడ యూరియా సమస్య తలెత్త కుండా, ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. యూరి యాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా అధికారులు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. ప్రస్తుతం రైతుల వ్యవసాయ పంటలకు అనుగుణంగా యూరియా సరఫరాను కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. యూరియా సరఫరా పంటవేసిన ప్రతి రైతుకు చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, డీలర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు కృషిచేయాలి

- **గాంధీభవన్ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం**



చేవెళ్ల, ఆగస్టు 18(నినాదం): తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అధ్యక్షతన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంను గాంధీ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కమలాక్షి రాజన్న, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వివిధ జిల్లాల అధ్యక్షులు, రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని దానికోసం అందరు శాయ శక్తులతో కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నియోజవర్గ మండల ఇన్చార్జులు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్**





**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు18: (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవటం సంతోషం గా ఉందన్నారు సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడని సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, ఎన్. స్వరూప, ఎం. లింగయ్య, ఎన్. సురేష్, ఎ. కృష్ణ, జి. వెంకన్న, జి.ఎస్. వాసు, వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్,వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన , బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జిపై కదలిక

**ఎంపీ వద్దిరాజు లేఖకు రైల్వే మంత్రి స్పందన**



**ఖమ్మం, ప్రతినిధి ఆగస్ట్ 18(నినాదం):** చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైల్వే క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పై కదలిక వచ్చింది ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు తెలిపారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర కు ఆగస్టు 7వ తేదీన రైల్వే మంత్రికి రాసిన లేఖలో రామకృష్ణాపురం గ్రామ సమీపం లోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తరచూ గేటు మూసి ఉంచడం వల్ల గ్రామస్తుల పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎంపీ రవిచంద్ర కు తిరిగి లేఖ రాశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం 107 లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణం చేపట్టే విషయంపై సాధ్యాసాధ్యాలను సంబంధించిన సమగ్ర నివేదిక కోరుతూ రైల్వే ఉన్నతాధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ లేఖలో బదులిచ్చారు. దీంతో రామకృష్ణాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం దిశగా కృషి చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణికి గైర్హాజరైతే కఠినచర్యలు

**నేటి ప్రజావాణి కి 30 ఫిర్యాదులు**

**నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం):** జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు, ఫిర్యాదు దారుల సమస్యలపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ లు పి అమరేందర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 30 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలు తీర్చేందుకు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30, గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా అత్యవసరమైన పని ఉంటే, ముందుగానే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కాంగ్రెస్ నేత గురజాల గోపి**



**మణుగూరు, ఆగస్టు 18 (నినాదం):** పినపాక నియోజకవర్గంలో గడిచి 24 గంటల నుంచి ఎడతెరిపి లేని భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైపోతుందని, భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి పేర్కొన్నారు. సోమవారం రేణుక చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో మణుగూరు చుట్టుపక్క ప్రాంతాలు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. పొంగుతున్న వాగుల్లో బర్రెల్లో ప్రజలు చాపల పేరుతో వేటకు వెళ్లొద్దని, అలాగే యువకులు ఈతల కోసం వెళ్లడం ప్రాణాల మీదకు తెచ్చుకోవడం అవుతుందని తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాలు మూలంగా రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారిమురుగు కాలువలు డ్రైనేజీలు పొంగి పొల్లడంతో ఈగలు దోమలు బెడద ఎక్కువగా ఉంటుందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నపిల్లలు వృద్ధులు ముఖ్యంగా రోగ పీడితులు కాసి వడపోసిన నీటిని మాత్రమే సేవించాలని నిల్వ ఉన్న పదార్థాలను సేవించకూడదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కలుషిత నీరు సేవించి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని దీని పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

**కేసరి సముద్రం చెరువు అలుగును**

# పరిశీలించిన కలెక్టర్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం):** సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని పరిశీలించిన, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా కలెక్టర్, మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కేసరి సముద్రం చెరువు తూము, అలుగు పరిశీలించిన కలెక్టర్ ముంపు ప్రాంతాల వద్ద 24/7 సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండాబెట్ల గ్రామం నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులు, జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ కోరారు. మత్స్యకారులు చేపల వేటకు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిమట్టాన్ని ప్రతిరోజూ పరిశీలించి నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖను ఆదేశించారు. అనంతరం తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని పరిశీలించి. అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. సిర్సవాడ, మాదారం ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండాచూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎవరివద్ద డబ్బులు వసూలు చేయలేదు..

**డైరెక్టర్‌గా అజ్జ శ్రీనివాస్, మంత్రి సుమన్‌ల తొలగింపు**

**కొత్త డైరెక్టర్లతో సీఎంసీ ఆసుపత్రి నిర్వహణ**

**విలేకరుల సమావేశంలో సీఎంసి ఛైర్మన్ షణ్ముగ లింగం**

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం) :** ఎవరి వద్ద నుంచి రూపాయి డబ్బు వసూలు చేయలేదని, ఎక్కడికి పారిపోలేదని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) ఛైర్మెన్ షణ్ముగ లింగం అన్నారు. డిచ్ పల్లి సీఎంసి మెడికల్ కాలేజ్ వ్యవహారంలో కాలేజ్ ఛైర్మెన్ షణ్ముఖ మహాలింగం సోమవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎంసి మెడికల్ కాలేజ్ లో నాలుగు నెలలుగా జరిగిన అవినీతి, అక్రమాలు నియామకాలపై స్పందించారు. ఎం/ఎస్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్,రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎంఎస్ఆర్) అనుభవజ్ఞులైన నిపుణులు, వైద్య నిపుణుల బృందం స్థాపించిందన్నారు. అక్టోబర్ 2024లో నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లిలోని సీఎంసి మెడికల్ కాలేజ్ నువివిధ దశల్లో రూ. 200 కోట్లతో మళ్ళీ ప్రారంభించి కొనసాగించేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఐఎంఎస్ఆర్ ప్రయత్నాలతో 500 పడకల సీఎంసి ఆసుపత్రిని మే 25న రాష్ట్ర అధికారుల ఆమోదంతో ప్రజల కోసం తిరిగి ప్రారంభించామని గుర్తు చేశారు. ఏప్రిల్ 2025లో నిజామాబాద్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అజ్జా శ్రీనివాస్ అనే వ్యక్తి 200 మంది వైద్యుల నెట్ వర్క్ ఉందని చెప్పి 30 మందిని నియమించారని దానికి యజమాన్యం అనుమతి లేదన్నారు. ఎంసిఐ, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నియమిచాలని సూచించామని కానీ డాక్టర్ అజ్జా శ్రీనివాస్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో పని చేస్తున్న డాక్టర్ మంత్రి సుమంత్ పలువురు వైద్యులు తాత్కాలిక నియామకాలతో పనిలోకి తీసుకున్నామన్నారు. డాక్టర్ అజ్జ శ్రీనివాస్ మెడికల్ కాలేజీ,ఆసుపత్రి, ఫార్మసీ దుకాణాల నిర్వహణ, నిర్మాణ పనులు,వైద్య పరికరాల కొనుగోలు క్యాంపస్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కన్నేశారన్నారు. మూడు చెక్కులు రూ. 5 కోట్లకు ఇచ్చారని దీని కోసం డైరెక్టర్ పోస్టు ఇచ్చామని, కానీ చెక్కులు డ్రా చేయడానికి వెళితే చెక్కుల డ్రా కు అనుమతి ఇవ్వొద్దని లేటర్ ఇచ్చాడని తెలిపారు. గోపతి రవి కుమార్, బానోత్ ప్రీతి యాజమాన్యంలోని ములుగులోని మెస్సర్స్ బాలాజీ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ఎ. శంకర చారి మధ్యవర్తిగా రూ.92 లక్షల విలువైన పాత వైద్య పరికరాలను కొనుగోలు చేసారని,ఈ డబ్బు చెక్కుల రూపంలో చెల్లించామని వీటిలో రూ.72 లక్షల సామాగ్రి ఇంక అందివ్వలేదన్నారు. ఏప్రిల్ 8 ,2025లో రూ.88,84,790 విలువైన పరికరాలను కొనుగోలు చేశారని సీఎంసి నుంచి తీసుకున్న వేకెంట్ చెక్కులను ఛైర్మెన్ అనుమతి లేకుండా అక్కడ అందజేశారని తిలపారు. దీనిపై ఆ కంపెనీ లీగల్ నోటీసులు జారీ చేయగా ఆ తరువాతనే అజ్జ శ్రీనివాస్ ను జూన్ 10న తొలగించారన్నారు. హైపవర్ కమిటీ చివరకు అజ్జ సర్టిఫికెట్లపై కూడా అనుమానాలు వ్యక్తం చేసింది. హెచ్పీఎస్, ఎన్ఎంసీ లు అజ్జ శ్రీనివాస్ దరఖాస్తును తిరస్కరించాయన్నారు. చావనైనా చస్తా గానీ మెడికల్ కాలేజ్ నిర్వహిస్తానని, ఎవరి వద్ద నుంచి కూడా రూపాయి డబ్బులు వసూలు చేయలేదన్నారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేరానని, నేను ఎక్కడికి పారిపోలేదని ఛైర్మన్ అప్రూవల్ లేకుండా 120 మంది నియామకం చేసారని, అర్హత లేని వారిని తొలగించామన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ఖమ్మం, ఆగస్టు 18(నినాదం):** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రేగు చిలక లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను గ్రామ ఉపసర్పంచ్ ఎండపల్లి సత్యం సోమవారం అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో రేగులచెలక గ్రామానికి చెందిన బొంకూరి నరసయ్య అనారోగ్య కారణంగా హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 37,500 రూ సీఎంఆర్ఎఫ్ చెక్కుని గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండపల్లి సత్యం ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రికి సత్యంకి కృతజ్ఞతలు తెలిపారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 18 (నినాదం):** సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ 350 ఏళ్ల క్రితమే బహుజన సమాజాన్ని ఏకం చేసి తెలంగాణలో రాజ్యాధికారాన్ని ఆస్తాగతం చేసుకుని అగ్రవర్ణ జమీందారుల గడిల దొరలను గడగడలాడించి 21 కోటలను హస్తగతం చేసుకొని మహాత్మ జ్యోతిబాపూలే కన్న ముందే సామాజిక చైతన్యానికి నాంది పలికిన విప్లవ వీరుడు చైతన్య స్ఫూర్తిని నింపిన బహుజన చక్రవర్తి తెలంగాణ శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొని ఆడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించినప్పుడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరును జనగామ జిల్లాకు నామకరణం చేయాలని మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్ జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్ బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరవింద చారి. జిల్లా నాయకులు సుధాకర్ గౌడ్. సదుర్ల తిరుపతయ్య. టైపిస్ట్ రామకృష్ణ గౌడ్ బిజినపల్లి మండల బీసీ నాయకులు నరేందర్ గౌడ్. రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష, కార్యదర్శులుగా తోట కిరణ్, జమ్ముల రాజేష్**

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



**సత్తుపల్లి, ఆగస్టు 18 (నినాదం):** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది. స్థానిక చెర్రీస్ రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాలులో తాజా మాజీ అధ్యక్షుడు మాదిరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు అధ్యక్షులు భీమిశెట్టి రఘు రామారావు (రాము), మొహమ్మద్ షైబుద్దిన్ (షైబు), చీనేని బాలకృష్ణ (బాలు), రామిశెట్టి లక్ష్మణరావు సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా యనమాల విజయ్, చీపి గంగాధర్, కోశాధికారిగా కాకర్ల జగన్, కొవ్వూరి సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా నల్లటి మోహన్, బండి వేలాద్రి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సుధాకర్ గౌరవ సలహాదారులుగా తడికమళ్ల దేవదానం, నరుకుళ్ల రాము, బల్లెం చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సుధాకర్, రాము, షైబూ, బాలు, లక్ష్మణరావు వ్యవహరించనున్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన తోట కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పూర్వపు అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. ఈ సమావేశంలో కొర్ర బాలాజీ, జీడిమల్ల శ్రీనివాస్, బండారు ఉమా, గోదా విష్ణు వర్ధన్, బాజీ, మీరా, ఓబిలిశెట్టి రామారావు పాల్గొన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, అభినందనలు తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం**
**- సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కొత్తగా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, మొహమ్మద్ కమల్ పాషా పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో గురుకులాల ఆర్సీవో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం) :** జిల్లాకేంద్రంలో గురుకులాల ఆర్సీవో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పీడీఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో మూడు జిల్లాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ ఆర్సీవో కార్యాలయాలు రూరల్ ప్రాంతంలో గురుకుల పాఠశాలల , కళాశాలల ప్రాంగణంలో ఉన్నాయన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పనుల నిమిత్తం ఆర్సీవో కార్యాలయానికి వస్తే లోపలికి స్కూల్ వర్కింగ్ అవర్ లో రానివ్వడం లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో అందరికి అందుబాటులో ఆర్సీవో కార్యాలయాలు ఉండాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కూడా సానుకూలంగా స్పందించి ప్రభుత్వనికి లేఖ రాసి ఏర్పాటుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు మనోజ్,సాయికిరణ్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలి





**ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి**

**విద్యా బోధనా బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు ఇవ్వాలని**

**కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**

**ఖమ్మం, ఆగస్టు 18(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ తో పాటు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్, కళ్యాణ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అంగనవాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసీడీఎస్ ను మొత్తం నిర్వీర్యం చేసే పద్ధతిలో ఎపిని అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో 5 సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయం. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి. విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఇవ్వాలి. అదనపు వేతనం తదితర సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. 6 సంవత్సరాల లోపు పిల్లలకందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్య పైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైందిగా లేదు. ఇది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన 6 సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలలో కీలక పాత్ర ఎ పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉంది. ఎందుకంటే 6 సంవత్సరాల లోపు పిల్లలకు కావాల్సింది విద్య ఒక్కటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు (మానసిక) అభివృద్ధి ఈ వయసులోనే జరుగుతుంది. వయస్సును బట్టి కావాల్సిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యం కోసం 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికాహారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల ఉండదు. ఈ ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా ఈ పిల్లలకు రావు. పైగా శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక, మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడాల్సి వస్తుంది. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడున్న సమాజం యొక్క పరిస్థితిలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయటం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్టుమెంటు బలోపేతం కోసం మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే ప్రైవేటు విద్యను నిర్వీర్యం చేయాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి. శారీరక, మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అందించడానికి కావాల్సిన విద్యార్హతతో పాటు అపారమైన అనుభవం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఉంది. అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్కు సంబంధం లేని బీఎల్వో తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్యా మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు విద్య రెండు సమానమనే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ రాష్ట్ర నాయకులు పి రాజారావు గారు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. రమ్య, కే సుధారాధ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నాయకులు బి.కోటేశ్వరి, నాగమణి, పాపారాణి,ఉమ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి

**• రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం) :** బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ టి. చిరంజీవులు ను బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వారి స్వగృహం హైదరాబాద్ లో కలిసి శాలువ పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ బిసి లకు విద్యా ఉద్యోగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలన్నారు. బిసి లకు క్రీమిలేయర్ విధానాన్ని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ఉట్నూర్ సుభాష్, పల్లికొండ అన్నయ్య,వేణుగోపాల్, పాక శంకర్, మేకల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నుంచి తిరిగి వస్తున్న వాహనాలు

**విజయవాడ రహదారిపై ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్, ఆగస్టు 18(నినాదం):** విజయవాడ–హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వీకెండ్ ముగియడంతో ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. ఈ క్రమంలో ఏపీ నుంచి వేల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తుండడంతో విజయవాడ–హైదరాబాద్ హైవేపై, టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి దగ్గర ఫ్లైఓవర్ పనులు జరుగుతుండటంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో టోల్‌ప్లాజాల వద్ద మరిన్నీ బూత్‌లను ఓపెన్ చేశారు. హైవే పై భారీగా వాహనాల రద్దీ నెలకొనడంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందులోనే వర్షం కురుస్తుండటంతో వారి తిప్పలు మరింత ఎక్కువయ్యాయి.

## కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

**రెస్టారెంట్ ఉండాలనే నిబంధన సడలింపు**

**అమరావతి, ఆగస్టు 18(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త బార్ పాలసీ నిర్ణయం తీసుకుందని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 840 బార్లు ఏపీ వ్యాప్తంగా ఉన్నాయని.. పదిశాతం కల్లు గీత కులస్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు. కొత్త వారు ఈ వ్యాపారంలోకి రావడానికి కొన్ని మార్పులు చేశామని వివరించారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు–చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడిరచారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటు–oదని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడిరచారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

# ఢిల్లీలో బిజీగా మంత్రి లోకేశ్

**కేంద్రమంత్రులతో వరుస భేటీలు**

**ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు వినతి**

**బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం**

**రోడ్డు ప్రాజెక్టులపై నితిన్ గడ్కరీతో చర్చలు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 18(నినాదం):** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ–అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం–2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు – మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను వీరీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడిరచారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు – మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు–రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ – అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ – గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ – 16 వెంట విశాఖ పట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ లపై ఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్‌హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ–గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు చెన్నయ్ రహదారికి డైరక్టు కనెక్టివిటీ కోసం కుప్పంహోసూరు బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ– కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ –టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

**ఉచితబస్సుతో మహిళల్లో ఆనందం**

**దీనిని కూడా ఓర్వలేని వ్యక్తి జగన్**

**మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**




**అమరావతి, ఆగస్టు 18(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మహిళలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా వెళ్లగలుగుతున్నారని అన్నారు. అమరావతిలో జరిగిన మీడియాతో మాట్లాడుతూ, రోజుకు 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సేవలు వినియోగించుకుంటున్నారని అన్నారు. మహిళలు ఈ పథకం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడి–కై–నా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండపడ్డారు. భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాటాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటి–కైనా మార్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

**అనుబంధము–IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణగ్రహీత/సహ–ఋణగ్రహీత/హామీదారు పేరు/ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి నయోమి ఈదర ...ఋణగ్రహీత, 2. శ్రీ ఎర్మియా ఈదర ...సహ–ఋణగ్రహీత, 3. శ్రీ ముఖేష్ ఈదర ...1వ సహ–ఋణగ్రహీత, నివాసం: డోర్ నెం. 6-195, మాలపల్లి, కుంకలమర్రు, బాపట్ల, చీరాల, ఆంధ్రప్రదేశ్–523168. ఋణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000052. | 03-02-2025 & రూ. 6,74,347/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల నలభై ఏడు మాత్రమే) | 14-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, కారంచేడు మం॥, కుంకలమర్రు గ్రా॥, కుంకలమర్రు గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం. 6, సర్వే నెం. 536/1లోని 131.21 చ॥గ॥లు లేదా 110.21 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ భవనముతో కూడిన భూమి మరియు 840 చ॥అ॥ల ఆర్.సి.సి. భవనము, డోర్ నెం. 6-122, అసెస్‌మెంట్ నెం. 1048, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 13.6 అడుగులు, దక్షిణం: కట్టా షాలెము, కట్టా సజ్జనరావు లకు చెందిన ఇల్లు - 88.7 అడుగులు, పడమర: నూతలపాటి వీరయ్యకు చెందిన ఇల్లు - 13.2 అడుగులు, ఉత్తరం: ఈ ఆస్తికి మరియు ఆస్తికి మధ్య ఉన్న ఉమ్మడి గోడ ఈదరకృపానంద చెందినది - 88.7 అడుగులు. | | |
| 2 | 1. శ్రీ శ్రీనివాస్ ముత్యాల ...ఋణగ్రహీత, 2. శ్రీమతి విఆర్‌విఎల్ కుమారి ముత్యాల ...సహ–ఋణగ్రహీత, నివాసం: డి.నెం. 3-135, గోగన్న మఠం, మామిడికుదూరు మం॥, తూర్పు గోదావరి జిల్లా, కాలువ దగ్గర, అర్బన్, అమలాపురం, ఆంధ్రప్రదేశ్, ఇండియా–533248. ఋణ ఖాతా నెం. AP/RAJ/AMLP/A000000188. | 14-05-2025 & రూ. 23,63,474/- (రూపాయలు ఇరవై మూడు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై నాలుగు మాత్రమే) | 14-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదూరు ఎస్.ఆర్.ఓ., మామిడికుదూరు మండలం, గోగన్నమఠం గ్రామ పంచాయతీ ఏరియా, గోగన్నమఠం గ్రామం, జీరోయిట్ డ్రై, ఆర్.ఎస్. నెం. 173/4లో మొత్తం ఎ. 0.16 సెంట్లలో ఎ. 0.09 సెంట్లు దానికి సమానమైన 436 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలంతోపాటు ఆర్.సి.సి భవనం డోర్ నెం. 3-153 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నేల సత్య నారాయణ ప్రహారిగోడ, స్థలం, దక్షిణం: ఆదిమూలం పుల్లేశ్వరరావు టెయిల్ గృహము, స్థలం, పడమర: పంచాయతీ సిమెంట్ రోడ్డు, ఉత్తరం: ముత్యాల శ్రీనివాస్ మరియు ఇతరుల స్థలం. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీమతి సరోజిని పాతాల ...ఋణగ్రహీత, 2. శ్రీ పాతాల రాజారత్నం ...సహ–ఋణగ్రహీత, నివాసం: ఇ.నెం. 14-4, కొత్తపేట, మీనానాగరం, చాగల్లు మం॥, రాజమండ్రి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్–534342. ఋణ ఖాతా నెం. AP/RAJ/RJDR/A000000059. | 14-05-2025 & రూ. 7,39,362/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై రెండు మాత్రమే) | 16-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, చాగల్లు మండలం, చాగల్లు శివారు, మీరా నాగారం, ఆర్.ఎస్. నెం. 14/3, డోర్ నెం. 14-4లో ఉన్న 240 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలంలో ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నామవరపు దైవసహాయం స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: మాశెట్టి సూర్యారావు స్థలం, ఇల్లు, ఉత్తరం: కంచుమర్తి మునియ్య స్థలం, విస్తీర్ణం: 240 చ॥గ॥ల ఖాళీ స్థలం. | | |
| 4 | 1. శ్రీ రాజా కొండెపూడి ...ఋణగ్రహీత, 2. శ్రీమతి పద్మ కొండెపూడి ...సహ–ఋణగ్రహీత, నివాసం: డోర్ నెం. 3-117, శివ కలాని, ఎంపిపి పాఠశాల, తొట్టరముడి గ్రా॥, తొట్టరముడి అయినవిల్లి మం॥, తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, ఆంధ్రప్రదేశ్–533211. ఋణ ఖాతా నెం. AP/RAJ/AMLP/A000000080. | 14-05-2025 & రూ. 8,52,923/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు మాత్రమే) | 14-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** డా॥ బి.ఆర్. అంబేద్కర్, కోనసీమ జిల్లా, ఇంతకుముందు తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రీ, అయినవిల్లి మం॥, తొత్తరముడి గ్రామ పంచాయతీ, తొత్తరముడి గ్రా॥, ఆర్.ఎస్.నెం. 109-4లో ఉన్న స్థలం ఎ. 0.04 సెంట్లు దానికి సమానమైన 193.6 చ॥గ॥ల విస్తీర్ణములో గల ఆర్‌సిసి భవనము డోర్ నెం. 3-117 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: మట్టపర్తి పార్వతి ఇల్లు, పడమర: గెద్దం సావిత్రి ఇల్లు, ఉత్తరం: రోడ్డు. | | |
| 5 | 1. మనం వెంకటేశ్వర్లు ...ఋణగ్రహీత, 2. శ్రీమతి మనం సూర్యవతి ...సహ–ఋణగ్రహీత, నివాసం: నెం. 1-34/సి, వినాయకుని దేవాలయం వీధి, శృంగవృక్షం, తొండంగి మం॥, వినాయకుని దేవాలయం, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్–533408. ఋణ ఖాతా నెంలు. AP/RAJ/THRD/A000000058 & CO/CPC/CPOF/A000000203. | 27-03-2025 & రూ. 17,40,159/- (రూపాయలు పదిహేడు లక్షల నలభై వేల నూట యాభై తొమ్మిది మాత్రమే) | 16-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, తుని సబ్–రిజిస్ట్రీ, తొండంగి మం॥, ఎ. కొత్తపల్లి గ్రామ పంచాయతీ, ఎ. కొత్తపల్లి గ్రా॥, సర్వే నెం. 247/3లోని అసెస్‌మెంట్ నెం. 834, 290.4 చ॥గ॥లు లేదా ఎ. 0.06 సెంట్లు కలిగిన స్థలంలోని జి+1 ఆర్‌సిసి భవనముతో పాటు పాత డోర్ నెం. 3-129 = కొత్త డోర్ నెం. 5-62 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చింతపల్లి సింహాద్రికి చెందినది స్థలం మరియు ఇల్లు, దక్షిణం: అన్నందేవుల్ అప్పారావుకి చెందినది స్థలం మరియు ఇల్లు, పడమర: గాడి ఫీల్డ్ పుంత (సర్కార్ పుంత), ఉత్తరం: రాజవీధి. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల ఖాళీ స్థలం ఎ. 0.06 సెంట్లు లేదా 290.4 చ॥గ॥లు లేదా 242.77 చ॥మీ॥ బాత్రూమ్, టాయిలెట్‌తో కూడిన జి+1 ఆర్‌సిసి భవనంతో పాటు 1088 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 632 మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 6 | 1. శ్రీ దాదాసాహెబ్ షేక్ ...ఋణగ్రహీత, 2. శ్రీమతి సుహాసిని షేక్ ...సహ–ఋణగ్రహీత, నివాసం: డి.నెం. 1-88, జంగారెడ్డిగూడెం, విక్టరీ ప్రైడ్, అపార్ట్‌మెంట్ జి 3 ఫ్లాట్, జంగారెడ్డిగూడెం, అర్బన్, జంగారెడ్డిగూడెం, ఆంధ్రప్రదేశ్–534447. ఋణ ఖాతా నెం. AP/RAJ/THRD/A000000915. | 14-05-2025 & రూ. 25,28,466/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఆరు మాత్రమే) | 16-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** "విక్టరీ ప్రైడ్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 1050 చ॥అ॥ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ జి-3 డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం మరియు ఫ్లాట్ నెం. జి2, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, ఖాళీ ప్రదేశం, విస్తీర్ణం: 1050 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్ జి3 ఫ్లాట్ డోర్ నెం. 6-2-136 దగ్గర మరియు ప్రస్తుత డోర్ నెం. 1-188. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | | |
| 7 | 1. శ్రీ బాలాజీ బాలాజీ ...ఋణగ్రహీత, 2. శ్రీమతి దేరంగుల గాయత్రి ...సహ–ఋణగ్రహీత, నివాసం: డోర్ నెం. 1-19/1, ఆర్.ఎస్. నెం. 577/4, అగిరిపల్లి, అగిరిపల్లి మం॥, కృష్ణా జిల్లా–521221. ఋణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000231. | 14-05-2025 & రూ. 6,92,602/- (రూపాయలు ఆరు లక్షల తొంభై రెండు వేల ఆరు వందల రెండు మాత్రమే) | 12-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, ఆగిరి మం॥, నూజివీడు సబ్ రిజిస్ట్రీ కార్యాలయ పరిధిలో, సింహాద్రి అప్పారావ్‌పేట గ్రామ పంచాయతీ, ఆగిరి గ్రా॥, ఆర్. సర్వే నెం. 577/4లో 96.8 చ॥గ॥ల విస్తీర్ణము గల ఆర్.సి.సి. భవనము డోర్ నెం. 1-19/1, అసెస్‌మెంట్ నెం. 20 యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దేరంగుల రత్నరాజు ఇంటి స్థలం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: దేరంగుల వీర వెంకయ్య ఇంటి స్థలం. | | |
| 8 | 1. శ్రీ దెయ్యాల అప్పారావ్ ...ఋణగ్రహీత, 2. శ్రీమతి దెయ్యాల కుమారి ...సహ–ఋణగ్రహీత, నివాసం: 4-159, ఎస్‌సి కాలనీ, తొండంగి మం॥, ఎ నాగారం, రూరల్, తొండంగి, ఆంధ్రప్రదేశ్–533449. ఋణ ఖాతా నెం. AP/RJM/KKND/A000000324. | 14-05-2025 & రూ. 5,67,220/- (రూపాయలు ఐదు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ఇరవై మాత్రమే) | 16-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని ఎస్ఆర్ఓ, తొండంగి మం॥, ఎ.వి. నాగారం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 299/3లో ఉన్న 145.2 చ॥గ॥లు లేదా 121.96 చ॥మీ॥ల స్థలంతో పాటు మంగళూరు టైల్డ్ హౌస్ డి.నెం. 4-165, అసెస్‌మెంట్ నెం. 763 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 34.6 అడుగులు: పంచాయతీ సిమెంట్ రోడ్డు, పడమర: 34.2 అడుగులు: బత్తిన మధుబాబు కు చెందిన స్థలం, దక్షిణం: 38 అడుగులు: దెయ్యాల చంటెమ్మ కు చెందిన ఇల్లు, ఉత్తరం: 38 అడుగులు: పంచాయతీ సిమెంట్ రోడ్డు. పైన పేర్కొన్న సరిహద్దులలో 145.2 చ॥గ॥లు లేదా 121.96 చ॥మీ॥ల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మొ॥గు॥తో కూడిన మంగళూరు టైల్డ్ గృహము. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 19.08.2025, (అధీకృత అధికారి) – హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పులివెందులపై మార్ఫింగ్ వీడియోల పోస్ట్

**అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు**

**గుంటూరు,ఆగస్టు 18(నినాదం):** మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబుపై గుంటూరు ఎస్పీకి గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో హరిబాబు మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓట్లు రిగ్గింగ్ చేశారంటూ అంబటి రాంబాబు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేసిన అంబటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు హరిబాబు. పశ్చిమ బెంగాల్‌లో 2023లో జరిగిన ఎన్నికల వీడియోను మార్ఫింగ్ చేసి ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. 2024లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ మారకపోవడం దారుణమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు పెట్టి టీ–డీపీపై బురద జల్లారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పరిపాటిగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంబటి రాంబాబు జైలుకు వెళ్లడం ఖాయమని వడ్రాణం హరిబాబు వార్నింగ్ ఇచ్చారు.

# వైకాపా పాలనలో నీటిపారుదల నిర్వీర్యం

**అసత్య ప్రచారాలపై మండిపడ్డ నిమ్మల**



**భీమవరం, ఆగస్టు 18(నినాదం):** రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్‌కు గండి పడింది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు–కొట్టుకుపోతాయని అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసు గులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టు–కోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2019–24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు– పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీ–ఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు– విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశామని నిమ్మల వివరించారు.

# విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

**అదేపనిగా సొంత పత్రిక, ఛానళ్లలో తప్పుడు వార్తలు**

**వీటిని ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలి**

**అర్హులైన వారికే నామినేటెడ్ పదవుల పంపిణీ**

**అమరావతి, ఆగస్టు 18(నినాదం):** నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో వైసిపి నేతలుఅసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఖండించాలని అన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా నేతలతో సీఎం –టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు.రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఓ సారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సిఎం సూచించారు. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టు–కుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినే–టెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం అని అన్నారు. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలని చంద్రబాబు అన్నారు.

# శ్రీవారి దర్శనం పేరుతో టోకరా

**ఇద్దరిని పట్టుకున్న టీటీడీ అధికారులు**

**తిరుమల, ఆగస్టు 18(నినాదం):** కలియుగ దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇదే అదునుగా భావించిన కొందరు దళారులు మోసాలకు పాల్పడుతున్నారు. సోషియల్ మీడియా వేదికగా భక్తులను మోసగిస్తున్నారు దళారులు. శ్రీవారి భక్తులను దర్శనాల పేరుతో మోసం చేస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కి చెందిన భక్తుడి వద్ద దర్శనాల పేరుతో రూ. 90 వేలు వసూలు చేసినట్లు– గుర్తించారు. భక్తుడు దళారుపై టిటిడి విజిలెన్స్ కి పిర్యాదు చేయడంతో మోసం వెలుగుచూసింది. దళారులు శర్మ, నటరాజ్ లపై ఇప్పటికే 12 కేసులు నమోదైనట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.. టిటిడి అధికారిక వెబ్ సైట్ ద్వారానే టిక్కెట్లు పొందాలని టిటిడి సూచిస్తోంది.


# మాజీమంత్రి కాకాణికి షరతులతో బెయిల్

**తెలుగు రాష్ట్రాలు దాటి వెళ్లరాదని హైకోర్టు ఆంక్షలు**

**అమరావతి, ఆగస్టు 18(నినాదం):** మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో కాకాణి రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది. ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ–12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

# సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**అధికారులతో సమీక్షించిన టిటిడి ఇవో**



**తిరుమల, ఆగస్టు 18(నినాదం):** తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు బరహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ ఏర్పాట్లను సమీక్షిం చారు. సమీ క్షలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజుల తో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**రోడ్డుపైనే బైఠాయంచిన నిరసన**

**అనంతపురం, ఆగస్టు 18(నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.. తాడిపత్రి ఎంట్రీకి బ్రేక్ వేశారు పోలీసులు.. హైకోర్టు ఆదేశాలతో ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని నారాయణరెడ్డి పల్లె వద్ద అడ్డుకున్నారు. దీంతో, రోడ్డుపై బైఠాయించారు పెద్దారెడ్డి.. దాదాపు 4 గంటలుగా నారాయణరెడ్డి పల్లె వద్ద రోడ్డుపై బైఠాయించారు. అయితే, తాడిపత్రి వైపు వెళ్ల కుండా బారికేడ్స్ ఏర్పాటు– చేసిన పోలీసులు.. భారీగా మోహరించారు.. కానీ, పెద్దారెడ్డి వచ్చే సమయంలోనే తాడిపత్రిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. దీంతో, ఉద్రిక్త వాతావారణం ఏర్పడింది.. అయితే, తనను తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చేంత వరకు రోడ్డుపైనే బైఠాయిస్తాను కేతిరెడ్డి పెద్దా రెడ్డి అన్నారు . హైకోర్టు తీర్పు వల్లే 14 నెలల తర్వాత తాడిపత్రికి వెళ్తున్నాను.. కానీ, హైకోర్టు ఆదేశాలను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని మండి పడ్డారు .. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజలకు అందు బాటులో ఉంటాను. వైసీపీ శ్రేణులు సమన్వ యం పాటించాలి.. నన్ను కలిసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావద్దు అని విజ్ఞప్తి చేశారు.. అవతలి వ్యక్తులు ఉంటే రాదా? అని ప్రశ్నించారు.. అసలు జేసీ చెప్పినట్టే పోలీసులు వింటున్నారంటూ దుయ్యబ ట్టారు.. నన్ను పోలీసులు అడ్డుకున్నారు.. శాంతి భద్ర తల సమస్య ఏదైనా ఉంటే పోలీసులు చూసుకోవాలి.. కానీ, నన్ను అడ్డుకోవడం దేనికి అని ప్రశ్నించారు..

# మంత్రి బుగ్గన అసత్య కథనాలు

**బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ విజయ్‌కుమార్**

**విజయవాడ, ఆగస్టు 18(నినాదం):** 'కాగ్' నివేదికపై వైకాపా నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డివి మభ్య పెట్టే మాటలేనని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. వైకాపాకు అర్థం కాక అంకెలను తారుమారు చేస్తోందని విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. జీఎస్టీ మొదలుకొని అన్నింటినీ కూటమి ప్రభుత్వంలో తక్కువ అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన సొంత ఆదాయాన్ని కూడా కలిపేసుకొని గత వైకాపా ప్రభుత్వానికి బాగా ఆదాయం వచ్చినట్లు– బుగ్గన మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

# తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

**శంకుస్థాపన చేసిన టిటిడి ఛైర్మన్**

**తిరుపతి, ఆగస్టు 18(నినాదం):** జిల్లాలోని తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు భూమిపూజ చేశారు. అంతకుముందు ఆయన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం ఆలయం, నూతన పుష్కరిణి నిర్మాణానికి ఛైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతవరణంలో కొలువైన సిద్దేశ్వరాలయ జీర్ణోద్ధరణ చేపట్టమన్నారు. ఆలయం శిథిలావస్థలో ఉన్నట్లు– చంద్రగిరి ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సీఎం చంద్రబాబు అనుమతితో.. ఆలయ పునర్నిర్మాణానికి రూ.19.13 కోట్లు– నిధులు మంజూరు చేసినట్లు– తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందన్నారు. మహాశివరాత్రి లోపు ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తిచేస్తామని వివరించారు. శివరాత్రి పర్వదినాన భక్తులకు సిద్దేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగిస్తామని తెలిపారు. ఉప ఆలయాలు, పుష్కరిణి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

సంపాదకీయం

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా దమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడిరచింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

## వర్షాలతో భారీగా

# నష్టపోయిన రైతులు

### రెండుసార్లు నాటుకున్నా తప్పని కష్టాలు

### ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు



గుంటూరు:రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం వాటిల్లగా ఇందులో గుంటూరు జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి ఎన్యూమరేషన్ పక్రియ చేపట్టలేదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏటా పొలాలు ముంపునకు గురికావడం, రైతులు తీవ్ర నష్టాలపాలవడం పరిపాటిగా మారింది.ఈ నేపథ్యంలో రైతులు పంటను కోల్పోయి ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఈ ఏడాది అన్నదాతలకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. వరిసాగు చేసిన రైతులు ఇప్పటి వరకు రెండుసార్లు వెదపద్ధతిలో విత్తనాలు చల్లగా ఒకసారి వర్షాభావం నష్టం వల్ల , రెండో విడత అతి భారీ వర్షాల కారణంగా పెట్టుబడులు దెబ్బతీశాయి. పంట ఎదుగుదల దశలో వైపరీత్యాల వల్ల ఎకరాకు ఒక్కో రైతు రూ.20 వేల వరకు నష్టపోయారు. ఈ నెల 12, 13 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షం వల్ల జిల్లాలోని దాదాపు లక్ష ఎకరాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు నష్టపోయిన రైతులు మూడోసారి వెదపద్ధతిలో సాగుకు అవకాశాలు లేవని, ఇప్పుడు నాట్లు వేయాలన్నా నారు అందుబాటులో లేదని వాపోతున్నారు. నారుమడులు పోసి నారు తయారు కావాలన్న కనీసం 30 రోజులు సమయం పడుతుందని ఈ లోగా అదునుదాటిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో తొలి పంటగా వరి సాగు, రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల పంటను ప్రాథమిక దశలోనే కోల్పోయారు. ప్రధానంగా తెనాలి డివిజన్‌లోని కొల్లిపర, దుగ్గిరాల, పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, చేబ్రోలు, పొన్నూరు తదితర మండలాల్లో కురిసిన అధిక వర్షాలకు పైరు నీట మునిగి ఎందుకూ పనికిరాకుండాపోయింది. వరితో పాటు– కూరగాయలు, ఆకుకూరల తోటలు దెబ్బతిన్నాయి. పసుపు, కంద పంటలు నీట మునిగాయి. గుంటూరు ఛానల్‌కు గండ్లు పడడం, కొండవీటి వాగు ముంపు వల్ల అధిక నష్టం జరిగింది. కాల్వ కట్టల పటిష్టతపై అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే అధిక నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. మూడ్రోజులపాటు– పొలాల్లో రెండు అడుగుల మేరకు నీరు నిల్వ ఉండడం వల్ల పైర్లన్నీ దెబ్బతిన్నాయి. అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. ఎకరాకు రూ.20 వేల వరకు ఒక్కో రైతుకు నష్టం వాటిల్లింది. కాల్వల మరమ్మతులు సక్రమంగా జరగపోవడం, పొలాల్లో నీరు బయటకు పోయే అవకాశాలు లేకపోవడం వల్ల పైర్లు నీట మునిగి పూర్తిగా నష్టం జరిగింది.

# ఇసిపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

### కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన



**న్యూఢిల్లీ, (నినాదం):** ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడిరచారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడిరట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చో రీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సు ఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుపట్ట డంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడిరది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయు ధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

### కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**న్యూ ఢిల్లీ, (నినాదం):** దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు– ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు వెల్లడిరచారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు.ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# మానవత్వం: మనిషిలోని మహోన్నత గుణం

మానవత్వం అంటే కేవలం మనుషులుగా జీవించడం మాత్రమే కాదు, మనిషిగా జీవించేందుకు అవసరమైన ఉన్నతమైన గుణాలను పెంపొందించుకోవడం. ఇది ఒక వ్యక్తిలోని కరుణ, దయ, ప్రేమ, సహనం, సానుభూతి వంటి సద్గుణాల సమ్మేళనం. ఒక సమాజం లేదా దేశం అభివృద్ధి చెందడానికి ఆర్థిక వనరులు ఎంత ముఖ్యమో, మనుషులు మానవత్వంతో జీవించడం అంతే ముఖ్యం. మానవత్వం లేని సమాజం కేవలం స్వార్థంతో నిండి, చిన్నాభిన్నం అవుతుంది. మన భారతీయ సంస్కృతి 'వసుధైవ కుటుంబకం' అనే గొప్ప సూత్రాన్ని బోధిస్తుంది, అంటే ఈ ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం అని. ఈ సూత్రం మానవత్వం యొక్క సారానికి ఒక చక్కని ఉదాహరణ.

**మానవత్వ అవశ్యకత:** మానవత్వం మనిషిని కేవలం ఒక జీవిగా కాకుండా, ఆలోచనలు, భావాలు కలిగిన ఒక మహోన్నత శక్తిగా మారుస్తుంది. ఇది మన సమాజ నిర్మాణానికి పునాదిగా పనిచేస్తుంది. మానవత్వం ఉన్న చోట ప్రజల మధ్య ప్రేమ, నమ్మకం, సహకారం పెరుగుతాయి. ఇది ఒకరికొకరు సహాయం చేసుకునే సంస్కృతిని ప్రోత్సహిస్తుంది, తద్వారా బలమైన సురక్షితమైన సమాజం ఏర్పడుతుంది. మానవత్వం కేవలం సమాజాన్ని మాత్రమే కాదు, ఒక వ్యక్తి అంతర్గత ఎదుగుదలకు కూడా సహాయపడుతుంది. ఇది ఒక వ్యక్తిని స్వార్థం నుండి దూరం చేసి, ఇతరుల పట్ల ప్రేమను పెంచుతుంది. ఇతరులకు సహాయం చేసినప్పుడు కలిగే ఆనందం, ఆత్మసంతృప్తి అంతర్గత శాంతి అమూల్యమైనవి. ఉదాహరణకు, మన చుట్టూ ఉన్న అనేక సంఘటనలను గమనించండి. ఒక రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు, వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే వ్యక్తిలో కనిపించేది మానవత్వమే. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులను కాపాడేవారు, నిరాశ్రయులకు ఆహారం, ఆశ్రయం కల్పించేవారు మానవత్వానికి నిలువుటద్దాలు. ఇటువంటి సంఘటనలు మనుషుల మధ్య నమ్మకాన్ని పెంచి, సమాజాన్ని మరింత దృఢంగా మారుస్తాయి. అంతేకాకుండా, ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి మానవత్వం అత్యంత అవశ్యకం. మానవత్వం అహింస, క్షమ అనే సూత్రాలను బోధిస్తుంది. ఈ గుణాలు యుద్ధాలు, కలహాలు, విద్వేషాలను తగ్గించి, ప్రపంచ దేశాల మధ్య సఖ్యతను పెంపొందించగలవు. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు, గొప్ప నాయకులు, తత్వవేత్తలు మానవత్వ గొప్పతనాన్ని చాటి చెప్పారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం, మదర్ థెరిస్స నిస్వార్థ సేవ, నెల్సన్ మండేలా క్షమాగుణం మానవత్వ శక్తికి నిదర్శనాలు.

**మానవత్వ ముఖ్య లక్షణాలు:** మానవత్వం అనే విస్తృతమైన భావనను మనం కొన్ని ప్రధాన లక్షణాల ద్వారా మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు. కరుణ, సానుభూతి అనేవి మానవత్వానికి మూలస్తంభాలు. కరుణ అంటే ఇతరుల బాధను అర్థం చేసుకొని, వారి స్థానంలో మనల్ని మనం ఊహించుకోవడం. ఒక పేదవాడి ఆకలిని, ఒక రోగి బాధను, లేదా ఒక నిస్సహాయుడి నిరాశను మనసుతో అనుభవించడమే కరుణ. ఈ కరుణ అనే భావనను ఆచరణలో పెట్టడమే సానుభూతి. కరుణ కలిగిన వ్యక్తి సహాయం చేయకుండా ఉండలేడు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. ఒకరికి మాట సాయం చేయడం, ధైర్యం చెప్పడం, లేదా ఒక చిన్న పనిలో తోడుగా ఉండటం కూడా సహాయమే. ఉదాహరణకు, బస్సులో ఒక వృద్ధుడికి సీటు ఇవ్వడం, బరువు మోస్తున్న వ్యక్తికి సహాయం చేయడం, లేదా దారి తప్పిన చిన్నారిని తల్లిదండ్రులకు చేర్చడం వంటి సంఘటనలు చిన్నవిగా అనిపించినా, వాటిలో మానవత్వం యొక్క గొప్పతనం దాగి ఉంటుంది. అలాగే, సహనం, గౌరవం మానవత్వంలో అంతర్భాగం. ప్రపంచం భిన్నత్వంతో కూడుకుని ఉంది. మనకు నచ్చని అభిప్రాయాలను కూడా గౌరవంగా స్వీకరించగలగడం గొప్ప మానవత్వ లక్షణం. భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడగలిగే గుణం ఇది. ఇక, ఎవరైనా మనకు హాని చేసినప్పుడు వారిపై పగ సాధించడం కంటే, వారిని క్షమించడం గొప్ప మానవత్వం. క్షమ అనేది మనసును తేలికపరిచే ఒక శక్తి. ఇది మనకు మానసిక ప్రశాంతతను ఇస్తుంది. చివరగా, సమానత్వం అనేది మానవత్వంలో ఒక ముఖ్యమైన భాగం. మానవత్వం అందరినీ సమానంగా చూడాలని బోధిస్తుంది. కులం, మతం, రంగు, లింగం, ధనవంతుడు–పేదవాడు వంటి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవించాలి. ప్రతి మనిషికి గౌరవంగా జీవించే హక్కు ఉంది.

**రోజువారీ జీవితంలో మానవత్వాన్ని పెంపొందించుకోవడం:** మానవత్వం అనేది కేవలం పెద్ద పెద్ద త్యాగాలు చేయడం ద్వారానే వ్యక్తమవుతుంది అనుకోవడం తప్పు. మన రోజువారీ జీవితంలో చిన్న చిన్న పనుల ద్వారా కూడా మానవత్వాన్ని ప్రదర్శించవచ్చు. ఉదాహరణకు, నిస్సహాయంగా ఉన్న జంతువులకు సహాయం చేయడం, పొరుగువారికి ఏదైనా చిన్న పనిలో తోడుగా ఉండటం, లేదా కష్టాల్లో ఉన్న స్నేహితుడిని పలకరించి ధైర్యం చెప్పడం వంటివి మనలో మానవత్వాన్ని పెంచుతాయి. రోడ్డుపై కూరగాయలు అమ్ముకునే వృద్ధురాలిని పలకరించి, ఆమెకు సహాయం చేయడం, లేదా వర్షంలో తడుస్తున్న వీధి కుక్కకు ఆశ్రయం కల్పించడం వంటివి చిన్న పనులే అయినా, వాటిలో గొప్ప మానవత్వం దాగి ఉంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించడం, ఒక చిన్న చిరునవ్వు కూడా ఇతరుల మనసును సంతోషపెడుతుంది. ఇతరుల తప్పులను విమర్శించడం కంటే, వారిని అంగీకరించడం, ప్రోత్సహించడం మానవత్వమే. మానవత్వం ఒక వ్యక్తిలోని నైతిక బలాన్ని, ఉన్నతమైన గుణాలను సూచిస్తుంది. ఇది మన సమాజాన్ని మరింత సంతోషంగా, శాంతియుతంగా ఉంచుతుంది. మనం ప్రతి ఒక్కరం మన జీవితంలో మానవత్వాన్ని పెంపొందించుకోవడం ద్వారా, ఒక మంచి సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడవచ్చు. ఎందుకంటే, మనిషి మనిషిగా జీవించడానికి తోడ్పడేది మనలో ఉండే మానవత్వం మాత్రమే. మానవత్వం అనేది మనం నేర్చుకోవాల్సిన ఒక పాఠం కాదు, మన జీవితంలో భాగం చేసుకోవాల్సిన ఒక అలవాటు.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

# గణిశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్

అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్యులేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు ... ఒకటేమితి, లెక్కల్లో వచ్చే ప్రతి అంశాన్నీ అతివేగంగా పరిస్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్ . పాస్కల్ (జూన్ 19, 1623 – ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త. బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ – మధ్య ప్రాంతంలో ఆవర్గ్నే ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి. ఫ్రాన్స్ కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ ధీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది. శంఖు పరిచ్ఛేదంలో అంతర్లి ఖితమైన ఏదైనా షడ్భుజి యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు. పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు.

## ఫోటోగ్రఫీ ఆద్యుడు జోసెఫ్ నిసిఫోర్ నిప్సీ

ప్రకృతి రమణీయతను ఆవిష్కరించడానికి, ప్రకృతి వైపరీత్యాలను కళ్ల ముందుంచడానికి, అందాల విందులను చూపడానికి, ఎగిరే పక్షిని లేదా సముద్ర జలంలో చేపను లోకానికి పరిచయం చేయడానికి, యుద్ధ విధ్వంసాలను ప్రపంచ మానవాళి దరికి చేర్చడానికి కెమెరాతో ఒక ఫోటో సరిపోతుంది. కెమెరాతో చరిత్రను రాయవచ్చు, గతాన్ని స్పష్టం చేయవచ్చు, వర్తమానాన్ని రికార్డు చేయవచ్చు, భవిష్యత్తును పరిచయం చేయవచ్చు. కెమరాతో తీసే ఫోటో లేదా ఛాయాచిత్రం ద్వారా వర్తమాన భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదను అందించడం జరుగుతోంది. ఛాయా చిత్రానికి ఆధారం కెమెరా. కెమెరాను ప్రేమిస్తూ, అవగాహన కలిగి, సృజనాత్మకతను జోడించి ఫోటోలు తీసే నిపుణులను ఫోటోగ్రాఫర్స్ అని పిలుస్తాం. ఫోటోగ్రఫీ కళ ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 19 ఆగష్టు రోజున "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం" లేదా "వరల్డ్ ఫోటోగ్రఫీ డే"ను పాటించడం 2010 నుంచి కొనసాగుతున్నది. ఫోచోగ్రాఫర్ల సేవలను గుర్తించడం, నైపుణ్యాలను ప్రోత్సహించడం, ఫోటోగ్రఫీ కళ పట్ల అవగాహన కల్పించడం, ప్రముఖ ఫోటోగ్రాఫర్లను సన్మానించుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ వేదికలు ఉపయోగపడతాయి.

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినం - 2025 ఇతివృత్తం:** 1836లో జోసెఫ్ నిసిఫోర్ నిప్సీ అను శాస్త్రజ్ఞుడు ఫోటోగ్రఫీని కనుగొన్నాడు. 1837లో బ్లాక్ అండ్ వైట్ చిత్రాలు తీయడంతో మొదలు నేటి స్మార్ట్‌ఫోన్ డిజిటల్ కెమెరా కలర్‌ఫుల్ ఫోటోల వరకు ఫోటోగ్రఫీలో పలు రకాలైన పెనుమార్పులు వచ్చాయి. 1837 లో ఫ్రెంచ్ దేశస్థులు 'లూయిస్ దగ్యురే'తో పాటు 'జోసెఫ్ నిసిఫోర్ నిప్సీ' ఆవిష్కరించిన 'దగ్యురో టైప్' ఫోటోగ్రాఫ్ పేటెంట్‌ను ఫ్రెంచ్ ప్రభుత్వం అధికారికంగా 19 ఆగష్టు 1939 రోజున గుర్తించడంతో పాటు ఈ ప్రక్రియను ప్రపంచానికి ఉచితంగా అందించడం జరిగిన కారణంగా ప్రతి ఏట 19 ఆగష్టున ప్రపంచ ఫోటోగ్రఫీ దినం పాటించడం జరుగుతోంది. ప్రపంచ మానవాళికి అందిన ఒక అమూల్య కానుక ఫోటోగ్రఫీ మాత్రమే. 1839లో సెల్ఫీ ఫోటోగ్రఫీ, 1861లో కలర్ ఫోటోగ్రఫీ, 1957 లో డిజిటల్ ఫోటోగ్రఫీ అందుబాటులోకి వచ్చాయి. కో డక్ ఇంజనీరు కృషితో డిజిటల్ ఫోటోగ్రఫీ అత్యంత ప్రజాదరణ పొందింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినం – 2025 ఇతివృత్తంగా "నాకు ఇష్టమైన ఫోటో (మై ఫెవరేట్ ఫోటో)" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది.

**ఫోటోగ్రఫీ పలు రకాలు:** ఫోటోగ్రఫీలో పలు రకాలు ఉన్నాయి. ల్యాండ్ స్కేప్, పోర్ట్రేట్, వైల్డ్ లైఫ్, ట్రావెల్, స్ట్రీట్, న్యూబార్న్, మ్యాకో ఫోటోగ్రఫీ లాంటి పలు రకాల ఫోటోగ్రఫీలు ఉన్నాయి. బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రాఫర్‌గా ఆన్సల్ ఆడమ్స్, ఫోటో జర్నలిజం పితామహుడిగా హెన్రీ కార్టియర్ బ్రెస్సన్, తొలి మహిళా ఫోటోగ్రాఫర్‌గా దొరోతియా లాంజ్, ఫోటోగ్రఫీ కళ ప్రచారకర్తగా ఆల్‌ఫ్రెడ్ స్టిగ్‌లిడ్జ్ లాంటి ఎందరో మహానుభావులు ఫోటోగ్రఫీ కళను మెరుగులు దిద్దడంతో నేడు మన చేతుల్లో స్మార్ట్‌ఫోన్ కెమెరా నాట్యం ఆడుతోంది. ఫోటోగ్రఫీ ఒక ప్రత్యేక కళ. ఫోటోగ్రఫీని జీవనాధారంగా చేసుకొని లక్షలాది ఫోటోగ్రాఫర్లు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గతాన్ని ఆల్బమ్‌లో బంధించేది ఫోటోగ్రఫీ మాత్రమే. ఛాయా చిత్రాలు కోట్ల మందిని ప్రభావితం చేస్తాయి, కోట్ల భావాలను వడ్డిస్తాయి. అక్షర రూపం ఇవ్వలేని భావాలను ఒక ఫోటో స్పష్టంగా వ్యక్తం చేయగలదు. పెళ్లి, శుభకార్యం, టూరిజమ్, ప్రయాణం, ప్రళయం, విపత్తు, ప్రకృతి సౌందర్యం లాంటివి కెమెరాకు చిక్కితే అవి ఇచ్చే కిక్కే వేరు. నేడు విశ్వవ్యాప్తంగా 400 బిలియన్ల వరకు ఫోటోలు తీయబడుతున్నాయి. చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది ఫోటోగ్రఫీ అని తెలుసుకొని ఫ్రో టోగ్రాఫర్లను గుర్తిస్తూ, ఆ కళాకారులను ప్రోత్సహిస్తూ, నిన్నటి చరిత్రను శాశ్వితంగా అపూర్వ నిధిగా దాచుకుందాం. కెమెరాకు కృతజ్ఞత తెలుపుదాం. కెమెరామెన్లను ఆలింగనం చేసుకుందాం, అద్భుత ఫోటోలను చూసి ఆనందంతో ముద్దాడుదాం.

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**


## ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా

# 'తమిళనాడు మోదీ'

68–ఏండ్ల మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డిఏ నిర్ణయించిన విషయం మనకు తెలుసు. 20 అక్టోబర్ 1957 రోజున గౌడర్ కుటుంబంలో కె. జానకి సి. కె. పొన్నుస్వామి దంపతులకు తిరుప్పూర్‌లో జన్మిం చిన చంద్రగిరి పొన్నుస్వామి రాధాకృష్ణన్ (సి పి రాధాకృష్ణన్) ఒక మంచి టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడిగానే కాకుండా కోయంబత్తూర్ చిదంబరం కళాశాలలో బిబిఏ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు.

**"తమిళనాడు మోదీ" రాధాకృష్ణన్ రాజకీయ ప్రస్థానం:**
తన 17వ ఏటి నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యకర్తగా సేవలు అందించిన తర్వాత 1974 భారతీయ జన సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలు అందించారు. బిజేపీ పార్టీలో చేరి క్రియాశీలత కార్యకర్తగా, మంచి నాయకుడిగా సేవలు అందించారు. 1998లో కోయంబత్తూర్ నుంచి ఎంపీగా, తిరిగి 1999లో ఎంపీగా గెలుపొందిన రాధాకృష్ణన్ 2004, 2014, 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తమిళనాడు బిజేపీ అధ్యక్షుడిగా 2004 – 07 మధ్య పని చేసి పార్టీ పునరుజ్జీవనానికి 93 రోజుల పాటు 19,000 కిమీ రథ యాత్రను చేపట్టి తీవ్రవాద నిర్మూలన, యూనిఫారం సివిల్ కోడ్ అవసరం, అంటరానితనాన్ని వ్యతిరేకించడం, మాదకద్రవ్యాల దుర్వినియోగం లాంటి అంశాలను ప్రచారం చేశారు. 2016–2020 మధ్య కేంద్ర ప్రభుత్వ "కాయిర్ బోర్డు ఆఫ్ ఇండియా"కు ఛైర్మన్‌గా సేవలు అందించారు. ఇటీవల వరకు బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సేవలు అందించిన రాధాకృష్ణన్ 2023–24 మధ్య ఝార్ఖండ్ గవర్నర్‌గా, 27 జూలై 2024 నుంచి నేటి వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ, పాండుచ్చేరీ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 17 ఆగష్టు 2025న ఎన్డీయే భారత ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించబడ్డారు. ఎన్డీయే మెజారిటీ ఉండడంతో ఆయన ఎన్నిక ఖాయమని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. "తమిళనాడు మోదీ" అనే ముద్దు పేరుతో పిలుచుకునే రాధాకృష్ణన్‌కు సౌమ్యుడిగా, చురుకైన భాజపా కార్యకర్తగా పేరుంది.
1985లో ఆర్. సుమతితో వివాహమాడిన రాధాకృష్ణన్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లయ న్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో చురుకైన సంఘ సేవకుడిగా రుజువు చేసుకున్న రాధాకృష్ణన్‌కు క్రికెట్, వాలిబాల్, పరు గు పందాల క్రీడలు అంటే మక్కువ ఎక్కువ. పలు దేశాలకు ప్ర యాణం చేసిన రాధాకృష్ణన్ వ్యక్తిత్వం నిర్మలం, నిరాడంబరం, వివాద రహితం, విశ్వాసపాత్రం. కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి అం శం ఇంకా తేలలేదు. ఏకగ్రీవం అవుతుందో కాదో కొద్ది రోజుల్లో బయట పడుతుంది. భారత తొలి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ నుంచి నిన్నటి 14వ ఉప రాష్ట్రపతి జగదీప్ ధనకర్ సేవలు అం దించారు. 09 సెప్టెంబర్ 2025 రోజున నిర్వహించే ఎన్నికలో భారత15వ ఉప రాష్ట్రపతిగా ఎవరు గెలుస్తారో స్పష్టం అవుతుంది.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



# మూత్రపిండాలు అద్భుతంగా పనిచేయాలంటే...
# ఎంత నీరు తాగాలి

మన శరీరంలో మూత్రపిండాలు చాలా ముఖ్యమైన భాగం.. ఇవి నడుము క్రింద వెన్నెముకకు రెండు వైపులా ఉంటాయి.. వాటి ఆకారం కిడ్నీ బీన్స్ లాగా ఉంటుంది.. అవి శరీరానికి ఫిల్టర్‌గా పనిచేస్తాయి. మూత్రపిం డాలు రక్తాన్ని శు భ్రపరుస్తాయి.. విషపూరిత పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో శరీరం నుంచి తొలగిస్తాయి. ఇది మాత్రమే కాదు, ఇది శరీరంలోని ఖనిజాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుతుంది. అలాగే, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయప డుతుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా పాత్ర పోషిస్తుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, శరీరంలో విషపదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఇది క్రమంగా తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది.

అందువల్ల, మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం..

శరీరంలోని ప్రతి ప్రక్రియకు నీరు అవసరం, కానీ మూత్రపిండాలకు ఇది చాలా ముఖ్యం.. మనం తగినంత నీరు త్రాగినప్పుడు, అది మూత్రపిండాల నుండి విష పదార్థాలను సులభంగా తొలగించడంలో సహాయపడు తుంది. నీరు మూత్రాన్ని పలుచన చేస్తుంది.. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, మూత్రపిండాల్లో రాళ్ళు వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరానికి తగినంత నీరు అందకపోతే, మూత్రం చిక్కగా మారుతుంది. మూత్రపిండా లపై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. డీహైడ్రేషన్ మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదాన్ని పెంచడానికి ఇదే కారణం.. అందుకే నీటిని మూత్రపిండాలకు ఉత్తమ సహజ ఔషధంగా పరిగణిస్తారు.

మూత్రపిండాల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు త్రాగాలి?..


సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ హిమాన్షు వర్మ మాట్లాడు తూ.. సాధారణంగా ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజంతా 3 నుండి 4 లీటర్ల నీరు త్రాగడం అవసరమని భావిస్తారు. అయితే, ఈ పరిమాణం వయస్సు, బరువు, సీజన్, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. వేసవిలో లేదా అధిక చెమట ఉన్నప్పుడు శరీరానికి ఎక్కువ నీరు అవసరం. అదే సమయంలో, మూత్రపిండాల సమస్యలు, మధుమేహం లేదా అధిక రక్తపోటు వంటి వ్యాధులు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీరు త్రాగాలి.ఎక్కువ నీరు త్రాగడం ఎంత హానికరమో.. తక్కువ నీరు త్రాగడం కూడా అంతే హానికరం.. అందుకే సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం.

సులభమైన మార్గం ఏమిటంటే, రోజంతా తరచుగా నీరు త్రాగడం.. మీ మూత్రం రంగుపై శ్రద్ధ వహించడం. లేత పసుపు లేదా స్పష్టమైన మూత్రం శరీరానికి తగినంత నీరు అందుతోందని సూచిస్తుంది.

ఈ విషయాలను గుర్తుంచుకోండి

రోజూ 8- 10 గ్లాసుల నీరు త్రాగాలి. దాహం వేసే వరకు వేచి ఉండకండి.. అప్పుడప్పుడు నీరు త్రాగండి. చక్కెర పానీయాలు లేదా సోడాకు బదులుగా సాదా నీటిని ఎంచుకోండి. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు నీరు త్రాగడం అలవాటు చేసుకోండి. వ్యాయామం చేసిన తర్వాత లేదా ఎండలో ఉన్న తర్వాత పుష్కలంగా నీరు త్రాగాలి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీరు త్రాగాలి. మూత్రం రంగుపై శ్రద్ధ వహించండి.. అది ముదురు పసుపు రంగులో కనిపిస్తే నీటి మొత్తాన్ని పెంచండి.

### ఆకు కూరల్లో
## రారాజు తెల్లగలిజేరు
### -ఆరోగ్య రహస్యాలు తెలిస్తే అసలు విడిచిపెట్టరు



పునర్నవ అనేది శరీరం నుండి అనేక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడే ఔషధం. సాధారణంగా ఇది మూలికల రూపంలో లభిస్తుంది కానీ ప్రజలు దీనిని మాత్రలు మరియు పొడి రూపంలో కూడా కొనుగోలు చేస్తారు.ప్రజలు మాత్రలు మరియు పొడి రూపంలో తీసుకోవడం సులభం అని భావిస్తారు. పునర్నవ మొక్కలో పొటాషియం నైట్రేట్ మరియు హైడ్రోక్లోరైడ్ పుష్కలంగా కనిపిస్తాయి. ఇవి వ్యాధి నివారణకు ప్రధాన కారకాలుగా పరిగణించబడతాయి. వర్షాకాలంలో పునర్నవ అనే ఎండిన మొక్క మళ్ళీ వికసించడం ప్రారంభిస్తుందని మీకు తెలియజేద్దాం. పునర్నవ భారతదేశం అంతటా, ముఖ్యంగా వేడి ప్రాంతాలలో సమృద్ధిగా కనిపిస్తుంది. ఈ మొక్క యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కొత్త మొక్కలు ఉద్భవిస్తాయి మరియు వేసవి కాలంలో ఎండిపో తాయి. పునర్నవ శరీరం నుండి ఏ వ్యాధులను తొలగించడంలో సహాయపడుతుందో తెలుసుకుందాం.

పునర్నవలో కార్డియోప్రొటెక్టివ్ లక్షణాలు కనిపిస్తాయి. ఇది గుండె సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. పునర్నవను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి లేదా గుండె జబ్బులను నివారించడానికి మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. పునర్నవ సహాయంతో అనేక రకాల గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల, ప్రజలు తరచుగా మూత్ర సంక్రమణ సమస్యను ఎదుర్కొంటారు. ఈ వ్యాధి పురుషులతో పాటు స్త్రీలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ పరిస్థితిలో, పునర్నవ ఒక ఔషధంగా పనిచేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మూత్ర నాళం క్లియర్ అవుతుంది. దీనితో పాటు, ఇది మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని కూడా నివారించవచ్చు. మూత్రపిండాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పునర్నవను తినండి. ఒక పరిశోధన ప్రకారం, పునర్నవ మొక్క, కొన్ని ఇతర మూలికలను కలపడం ద్వారా వ్యాధిగ్రస్తమైన మూత్రపిండాలను ఆరోగ్యంగా మార్చవచ్చు. దీని వినియోగం మూత్రపిండాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

## ఫొటో' చెదరని జ్ఞాపకం






**రూపాలకు ప్రతిరూపాలు ఫోటోలు..**

**స్మార్ట్ ఫోన్లు, సెకనులో సెల్ఫీలతో యూత్ అప్డేట్**

**నేడు వరల్డ్ ఫోటోగ్రఫీ డే**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** చెదిరిపోని జ్ఞాపకం.. కాలానికి కళ్లెం వేసి, చరిత్ర చెక్కిలిపై చెరగని సంతకంలా మిగిలిపోయే అద్భుత చిత్రం.. 'నా అన్న వాళ్లను గుర్తుకు తెచ్చి, గుండె గూటిని తడిమే నృత్యం.. ఫోటో ఇలాంటి ఫోటో కాలక్రమంలో ఎన్నో మార్పులకు లోనైంది. ఆధునికి టెక్నాలజీ జత కలిసి, కొత్త రంగులు అద్దుకున్నది. నాడు ఏదో ఒక ప్రత్యేక సందర్భానికి, అదీ కొన్ని వర్గాలకే పరిమితమైనా, నేడు ప్రతి ఒక్కరికి చేరువైంది! ముఖ్యంగా ఫోటోగ్రఫీ' కి ఫిదా అవుతున్న యూత్, సెకనులో 'సెల్ఫీ తో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నది! ఫోటో.. కోటి భావా లకు ప్రతీక.. కోట్లాది పదాల్లో.. లక్షలాది పంక్తుల్లో వేలాది పేజిల్లో.. వర్ణించినా కలగని అనుభూతి ఛాయా చిత్రంలో కలుగుతుంది. ఇది చెదరని జ్ఞాపకంగా మిగిలిపోతుంది అక్షరం, శబ్దం కన్నా దృశ్యం అత్యంత శక్తివంతమైనది.

**ఫోటోగ్రఫీ అంటే..!**

ఫోటో అంటే కాంతి.. గ్రఫీ అంటే రాత, ఫోటో అంటే కాంతితో రాయడమని అర్థం. 1820లో ఫ్రెంచి శాస్త్రవేత్త నిస్ఫోర్ ఫోటోతీసే పరికరాన్ని కనిపెట్టి తొలిఫోటో తీసినా ఒడిసి పట్టలేక పోయాడు. ఫోటోగ్రఫీకి ఆద్యుడిగా భావించే ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎల్ జే డాగురే 1826 నుంచి దృశ్యాన్ని బందించేందుకు ఎడతెరపి లేకుండా శ్రమించాడు. కాలం ఆగిపోయినా, మనిషి లేకపోయినా మన ముందు ఆనాటి జ్ఞాపకాలు నిలిపే సజీవ చిత్రానికి ఆద్యుడు డాగురే. 1925 సంవత్సరం నాటి నుంచి ఫోటోగ్రఫీపై చాలా రకాల పరిశోధనలు జరుగుతునే ఉన్నాయి. ఫ్రెంచ్ దేశానికి చెందిన డాగురే ఒక రకమైన ఫోటో గ్రాఫిక్ ప్రాసెస్ కనిపెట్టి ఫోటోలు తీసి చూపించాడు. దీంతో ఆక్స్ ఆడ్ సెన్సెస్ అకాడమీ వారు డాగురేకు సన్మానం చేశారు. ఈ క్రమంలో ఫోటోగ్రఫీ ప్రాసెస్ గురించి డాగురే ప్రపంచానికి చాటాడు. చివరకు 1839 ఆగస్టు 18న డాగురే సిల్వర్ ఆయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని బందించాడు. ఈ విషయాన్ని ఆగస్టు 19న ప్రకటించడంతో ఈ రోజును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**మరవలేని జ్ఞాపకం..!**

మన అనుదిన జీవితంలో గతం తాలూకు జ్ఞాపకాలే ఫోటోలు అని చెప్పవచ్చు. ఫోటోలు తీయడానికి కెమెరా కాదు.. మేము చేస్తున్నాయి. అయినప్పటికీ కెమెరాతో తీసిన ఫోటో అందమే వేరు.. అనుభూతే వేరు.. చూచింది, చదివింది మరిచి పోవచ్చు కానీ చూసింది మరవడం అంత తేలిక కాదు. అది ఫోటోకే చెల్లుతుంది. దూరంగా ఉన్న వారికి జ్ఞాపకాలతో దగ్గర చేసేవి ఫోటోలు మాత్రమే అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. నేటి ఆధునిక యుగంలో ఫోటోగ్రఫీ రంగం పలు వినూత్న మార్పులకు లోనైంది. ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోన్లు సెకనులో సెల్ఫీలతో యువత అపడేట్ చేస్తోంది.




### అన్నింటిని వెనక్కినెట్టి
## నం.1గా నిలిచిన ఎలక్ట్రిక్ స్కూటర్!



భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ రోజురోజుకూ వేగంగా పెరుగుతోంది. కానీ జూలైలో ఏ స్కూటర్ అత్యధికంగా అమ్ముడైందో మీకు తెలుసా? ఈ కాలంలో దేశంలోని పెద్ద కంపెనీలు బలమైన అమ్మకాలను నమోదు చేశాయి. దీనిలో మొదటి పేరు టీవీఎస్. ఇది అమ్మకాలలో అన్ని ఈవీలను వెనుకేసింది.

**అగ్రస్థానంలో టీవీఎస్ మోటార్:**

జూలై 2025లో TVS మోటార్ మొత్తం 22,256 యూనిట్లను విక్రయించింది. ఈ సంఖ్య సంవత్సరానికి 13.23 శాతం వృద్ధిని సూచిస్తుంది. TVS iQube వంటి కంపెనీ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్‌లు ఈ పనితీరులో ముఖ్యమైన పాత్ర పోషించాయి.

**రెండో స్థానంలో బజాజ్ ఆటో:**

బజాజ్ ఆటో అమ్మకాల పరంగా రెండవ స్థానంలో నిలిచింది. జూలైలో కంపెనీ 19,683 యూనిట్లను విడుదల చేసింది. ఇది గత సంవత్సరం కంటే 10.80 శాతం ఎక్కువ. దీనితో పాటు చేతక్ EV కి పెరుగుతున్న డిమాండ్ బజాజ్ గణాంకాలను బలోపేతం చేసింది.

**ఓలా ఎలక్ట్రిక్‌కు భారీ నష్టం:**

ఓలా ఎలక్ట్రిక్ మూడవ స్థానంలో ఉంది. కంపెనీ అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 57.29 శాతం తగ్గి కేవలం 17,852 యూనిట్లకు చేరుకున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించిన ఓలా ఈసారి కఠినమైన సవాలును ఎదుర్కొంది.

**అథర్ ఎనర్జీ బలమైన పునరాగమనం:**

అమ్మకాల పరంగా ఏథర్ ఎనర్జీ నాల్గవ స్థానాన్ని దక్కించుకుంది. అద్భుతమైన వృద్ధిని కూడా నమోదు చేసింది. కంపెనీ అమ్మకాలు 59.04 శాతం పెరిగి 16,251 యూనిట్లకు చేరుకున్నాయి. ఏథర్ 450%, 450 వంటి మోడల్స్ చాలా మంది వినియోగదారులను ఆకర్షించాయి. ఐదవ స్థానంలో హీరో మోటోకార్ప్ EV విభాగంలో సంచలనం సృష్టించింది. కంపెనీ అమ్మకాలు 107.20% పెరిగి 10,501 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ వృద్ధిలో విడా సిరీస్ స్కూటర్లు గణనీయమైన పాత్ర పోషించాయి.

**టీవీఎస్ ఐక్యూబ్ :**

టీవీఎస్ ఐక్యూబ్ లైనప్ ఇప్పుడు 2.2% బ్యాటరీ కలిగిన బేస్ వేరియంట్‌తో ప్రారంభమవుతుంది. ఈ వేరియంట్‌కు 75 కి.మీ పరిధిని క్లెయిమ్ చేస్తుంది. ఈ వేరియంట్‌కు 0 నుండి 80 శాతం వరకు ఛార్జింగ్ సమయం 2 గంటలు ఉంటుందని, అన్నిమోడల్‌లు 950% ఛార్జర్‌తో ప్రామాణికంగా వస్తాయి. బేస్ ఐక్యూబ్ గరిష్ట వేగం గంటకు 75 కి.మీ కంటే కొంచెం తక్కువగా ఉంటుంది. బరువు 115 కి.గ్రా. సీటు కింద స్టోరేజీ ప్రాంతం కొద్దిగా తక్కువగా ఉంటుంది.

## ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రం

ప్రపంచంలోనే అతి పెద్ద వజ్రం కనుగొనబడింది. ఈ అరుదైన, భారీ వజ్రం ఆఫ్రికాలో అత్యంత వజ్రాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ఒకటైన బోట్స్వానాలోని కరోవే వజ్ర గనిలో కనుగొనబడింది.దీనిని కెనడియన్ మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కనుగొంది. ఇది రత్నం-నాణ్యత గల వజ్రం. ఇది కుల్లినన్ డైమండ్ తర్వాత ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రం. ఈ వజ్రం బరువు 2,492 క్యారెట్లు. ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రంగా నిలిచింది. దీనిని ఆగస్టు 2024లో కెనడియన్ మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కార్ప్ కనుగొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రం కుల్లినన్ వజ్రం. దీని బరువు 3,106 క్యారెట్లు.

# పీఎఫ్ క్లెయిమ్ చేసుకుంటున్నారా?

### ఈ తప్పులు అస్సలు చేయకండి?.. లేదంటే..




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇటీవల క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను వేగవంతం చేసిన తర్వాత, ఇప్పుడు EPFO మరో పెద్ద పథకంపై పని చేస్తోంది.దీని ప్రకారం భవిష్యత్తులో ATM PF డబ్బును తీసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రయత్నాలన్నీ ఉన్నప్పటికీ, ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించిన కోట్లాది మంది వాటాదారులలో, ప్రతి నలుగురిలో ఒకరి క్లెయిమ్ రిజెక్ట్ అయ్యింది. మింట్ నివేదిక ప్రకారం, గత ఏడాది మొత్తం 1.6 కోట్ల క్లెయిమ్‌లు రిజెక్ట్ అయినట్టు తెలుస్తోంది. కాబట్టి మీరు పీఎఫ్ విత్‌డ్రా చేసేప్పుడు ఈ క్రింది వాటిని ఒక సారి పరిశీలించండి.చిన్నపొరపాటు వల్ల కూడా PF డబ్బులు చిక్కుకుపోవచ్చు.

EPFO వ్యవస్థ.. మీ రికార్డులలో నమోదు చేయబడిన వివరాలన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. మీ పేరు, పుట్టిన తేదీ లేదా ఉద్యోగంలో చేరిన, రిజైన్ చేసిన తేదీ స్పెల్లింగ్‌లో చిన్న తప్పు ఉన్న కూడా మీ %ళాఖీ% క్లెయిమ్‌ను రిజెక్ట్ అవుతుంది. ఆధార్ కార్డ్, %జూఖీ% రికార్డులలో మీ పేరు కొద్దిగా భిన్నంగా ఉన్నా కూడా, క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. కాబట్టి ఉద్యోగులు తమ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోండి. వాటిలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోండి.

**UAN, ఆధార్ లింక్ చేయకపోవడం**

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతీది మన ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటుంది. EPFO వ్యవస్థ కూడా ఆధార్ లింకింగ్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంది. మీ (యూనివర్సల్ అకౌంట్ నంబర్) ఆధార్‌తో లింక్ చేయకపోతే, PF క్లెయిమ్ ప్రక్రియ ఆగిపోతుంది. మీరు KYC అప్‌డేట్ చేసుకున్నప్పుడు కొన్ని సార్లు EPFO పోర్టల్‌లో ఆమోదించబడింది అని కనిపిస్తుంది, కానీ అదే సమాచారం బ్యాకెండ్‌లో నిలిచి పోయింది. ఈ సాంకేతిక లోపం కారణంగా, చాలా మంది ప్రజలు నెలల తరబడి తమ PF డబ్బుల కోసం వేచి చూడాల్సి వస్తుంది.

**రెండు UAN నంబర్లు ఉండటం**

మనం ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు అక్కడ మనకు మళ్లీ కొత్త పీఎఫ్ అకౌంట్‌తో పాటు, కొత్త UAN నంబర్‌ను ఇస్తారు. కానీ ఇలా చేయడం తప్పు. మీరు వేరే కంపెనీకి వెళ్లినప్పుడు.. మీ పాత UAN నెంబర్‌నే ఇచ్చి పీఎఫ్‌ను మెర్జ్ చేసుకోండి. EPFO నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తికి ఒకే UAN ఉండాలి. రెండు UANలు ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడితే, వాటిని విలీనం చేయడం మరింత కష్టమవుతుంది. అటువంటి సందర్భాలలో, %ళాఖీ% క్లెయిమ్ రిజెక్ట్ అవ్వడం లేదా.. వెరిఫికేషన్‌లో ఉండిపోవడం జరుగుతుంది.

**బ్యాంక్ వివరాల సరైన సమాచారం అవసరం.**

PF క్లెయిమ్ ఫారమ్ నింపేటప్పుడు తప్పు బ్యాంక్ డీటెయిల్స్ కరెక్ట్‌గా ఉండేలా చూసుకోండి. బ్యాంక్ ఖాతా నంబర్ లేదా %×ఖీూజ% కోడ్, తప్పు యజమాని పేరు లేదా అసంపూర్ణ సమాచారం వంటి చిన్న పొరపాటు వల్ల కూడా మీ క్లెయిమ్ తిరస్కరించబడుతుంది. ఇదే కాకుండా అకౌంట్ డీటెయిల్స్‌లో మన కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా పడిన కూడా క్లెయిమ్ ఆగిపోతుంది. ఉదహారణకు( తండ్రి పేరుకు బదులుగా తల్లి పేరు రాయడం లేదా జీవిత భాగస్వామి పేరును తప్పుగా పూరించడం వంటివి).

**PF క్లెయిమ్ తిరస్కరణను ఎలా నివారించాలి?**

PF క్లెయిమ్ తిరస్కరణను నివారించడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే.. ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం. దీని కోసం, మీ EPFO సంబంధిత సమాచారం, పత్రాలన్నింటినీ ఎల్లప్పుడూ అప్‌డేట్ చేసుకొని ఉంచండి. వాటిలో ఎలాంటి కరెక్షన్స్ లేకుండా చూసుకోండి. మీరు పీఎఫ్ క్లెయిమ్ చేసే ముందు మీ ఆఫీస్ యజమాని నుండి అన్ని సమాచారాన్ని ధృవీకరించడం కూడా చాలా ముఖ్యం. దీనితో పాటు, మీకు ఏదైనా సాంకేతిక లేదా ప్రక్రియ సంబంధిత సమస్య ఉంటే, మీ సమస్యను త్వరగా పరిష్కరించుకోవడానికి %జూఖీ% గ్రీవెన్స్ పోర్టల్‌ను ఉపయోగించండి. పైన పేర్కొన్న అంశాలను పాటించడం ద్వారా PF క్లెయిమ్ తిరస్కరణను నివారించవచ్చు.

### భారతదేశంలోని ఈ జిల్లాలో
# రెండు దేశాల రైల్వే స్టేషన్లు.. ఎక్కడో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్. అ ఆలాగే ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. 67 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవున్న ట్రాక్‌పై ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లు నడుస్తాయి.లక్షలాది మంది ప్రయాణికులను వివిధ గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. నివేదికల ప్రకారం.. దేశవ్యాప్తంగా సుమారు 7349 రైల్వే స్టేషన్లు ప్రయాణికులను అనుసంధానిస్తున్నాయి. వీటిలో పెద్ద టెర్మినల్స్, జంక్షన్లకు చిన్న హాల్ట్‌లు ఉన్నాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ఈ స్టేషన్ల గుండా ప్రయాణించి తమ గమ్యస్థానాన్ని చేరుకుంటారు.భారతదేశంలోని వివిధ జిల్లాల్లో రైల్వే స్టేషన్లు ఉన్నాయి. కానీ బీహార్‌లోని మధుబని జిల్లా మిగతా వాటి కంటే ప్రత్యేకమైనది. ఇక్కడ ఒక రైల్వే స్టేషన్ ఉంది. ఇది భారతదేశానికి అనుసంధానించి ఉండడమే కాకుండా కాకుండా పొరుగు దేశమైన నేపాల్‌కు కూడా నేరుగా అనుసంధానించబడి ఉంది.భారతదేశంలోని చివరి రైల్వే స్టేషన్ మధుబని జిల్లాలోని జయనగర్‌లో



ఉంది. నేపాల్ సరిహద్దు ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. నేపాల్ రైల్వే స్టేషన్ కూడా ఇక్కడ నిర్మించారు. రెండింటినీ అనుసంధానిం చడానికి ఒక ప్రత్యేక ఓవర్‌బ్రిడ్జిని నిర్మించారు.జైనగర్ రైల్వే స్టేషన్ భారతదేశం నుండి చివరి స్టేషన్‌గా పరిగణిస్తారు. దీని తరువాత సరిహద్దు దాటిన తర్వాత నేపాల్ రైల్వే స్టేషన్ కనిపిస్తుంది. అందుకే ఈ ప్రదేశం ప్రయాణికులు, రైల్వే నెట్‌వర్క్ పరంగా చాలా ప్రత్యేకమైనదిగా ఉంది.భారతదేశం - నేపాల్ నుండి ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణిస్తారు. ఈ స్టేషన్లు రెండు దేశాలను అనుసంధానించడానికి ఒక ముఖ్యమైన మార్గంగా ఉన్నాయి.నేపాల్ వెళ్లే ప్రయాణికులు ఈ మార్గం గుండా ప్రయాణించడానికి కఠినమైన తనిఖీలు చేయించుకోవాలి. ప్రయాణికులు తమ లగేజీ, పత్రాలను తనిఖీ చేసిన తర్వాతే మరొక దేశం రైల్వే సరిహద్దులోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు.

## బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**నాచారం, ఆగస్టు 18 (నినాదం):** బహుజనుల విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఫేస్ చౌరస్తా ప్రధాన కూడలిలో ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డగా, తెలుగు తొలి బహుజన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి, ఏడున్నర నెలల పాటు గోల్కొండను ఏలిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని తెలిపారు. పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొగలులను ఎదిరించారని, 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి నిలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అలాంటి గొప్ప యోధుడి జయంతి, వర్ధంతిని ప్రతి ఏటా అధికారిక కార్యక్రమాలుగా ప్రభుత్వం నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం నాయకులు మల్లేష్ గౌడ్, ఏ.కృష్ణ గౌడ్, టీ.కృష్ణ గౌడ్, మురారి గౌడ్, బాలయ్య గౌడ్, సురేష్ గౌడ్, సాయిలు గౌడ్, శ్రవణ్, ఎట్టయ్య గౌడ్, యు.శీను, అశోక్ గౌడ్, ఏ.అంజయ్య గౌడ్, చెక్కిళ్ళ చంద్ర శేఖర్ గౌడ్, నవీన్ గౌడ్, కిషోర్, డి.నరసింహ గౌడ్, హనుమాన్ దాస్ గౌడ్, యాదగిరి గౌడ్ మరియు బీజేపీ డివిజన్ అధ్యక్షులు రాంప్రదీప్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జల్ జంగల్ జమీన్‌లపై ఆదివాసీలదే అధికారం

### ఈనెల 24న వరంగల్లో బహిరంగ సభ

### పిఓడబ్ల్యు (విముక్తి) సునీత ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**జవహర్‌నగర్, ఆగస్టు 18(నినాదం):** ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు, ఆదివాసీలపై మరణహోమం సృష్టించడం దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే కాల్పులను విరమించి శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో పీవోడబ్ల్యూ(విముక్తి) పెర్కసునిత ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల పోరాట సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ప్రజా సంఘాల సమక్షంలో వాల్ పోస్టర్ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా... ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ 28 రకాల ఆటవీ నిక్షేపాలను బడా కంపెనీలకు కట్టబెట్టేందుకు జరుగుతున్న కుట్రకు ఆదివాసీ ప్రజలు అడ్డుగా ఉన్నారని, వారి హక్కులను కాలరాస్తూ బలవంతంగా తరిమేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఎన్‌కౌంటర్లలో 600పైగా ఆదివాసీలను పొట్టనపెట్టుకున్నారని, దీనిపై సుప్రీంకోర్టు జడ్జిచేత న్యాయ విచారణ చేపట్టి బాధ్యులైన పోలీసు, మిలటరీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్ ఈ నెల 24న తలపెట్టనున్న ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ సభను విజయంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రములో షేక్షావలి, సావిత్రి, మోనాల్లదుర్గాప్రసాద్, శివకుమార్, బాలు, కాలేషా, వెంకటాచారి, మొయిన్, గౌస్, యాకస్వామి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహ ఏర్పాటు

# హర్షణీయం

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి




**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ గౌడ కులవృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని తెలిపారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బీసీ విద్యార్థులకు విద్యలో నైపుణ్యం కోసం ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకుడు మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### రాచకొండ సిపి సుధీర్ బాబు



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 18 (నినాదం) :** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. సోమవారం రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయంలో పోలీసు కమిషనర్ సుధీర్ బాబు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి జిల్లాలకు సంబంధించి గణేష్ ఉత్సవాలు నిర్వాహణ పై అదనపు కలెక్టర్లు, డిసిపిలు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, వాటర్ వర్క్స్, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 27వ తేది నుండి సెప్టెంబర్ 6వ తేది వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. నిమజ్జనం చేసే సమయంలో చెరువుల వద్ద లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శానిటేషన్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడటం జరుగుతుంది అని తెలిపారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి అదనపు కలెక్టర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, పోలీసు అధికారులు, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపదలో చేయూత సీఎం సహాయనిధి

### కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (నినాదం):** నిరుపేదలకు ఆపదలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో చేయూతనిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ వాసులు ఎన్.సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఎం.ఎన్.జె ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5 లక్షల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 5,00,000/- ఐదు లక్షల రూపాయలు ) సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాలను ఎన్ . సంజీవ్ కుమార్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారం

### 2 కోట్ల 75 లక్షల రూపాయలతో

### గల్లిగల్లీకి సీసీ రోడ్లు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/ పటాన్‌చెరు, ఆగస్టు 18 (నినాదం):** పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, శక్తి ఎంక్లేవ్, శ్రీ రామ్ నగర్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బీరప్ప బస్తి, జ్యోతి నగర్, మల్లన్న బస్తి, బాలాజీ నగర్, ఓల్డ్ విలేజ్, తదితర కాలనీలలో 2 కోట్ల 75 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా నిరంతరం సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, కమిషనర్ కిషన్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ హైదరాబాద్, ఐఎంఏ ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్







**కాప్రా, ఆగస్టు 18 (నినాదం ):** లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఈసీఎల్ వారి ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్ ను ఏఎస్ రావు నగర్ పరిధిలో ఉన్న హోటల్ కినారా గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను తెలంగాణ రాష్ట్రంలోని ఈస్ట్ హైదరాబాద్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా లైవ్ వర్క్ షాప్ ను సోమవారం హోటల్ ఆరంభించారు. ఈ వర్క్ షాప్ కు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైద్యులు అంతర్దృష్టి విద్యా చర్చలతో పాల్గొన్నారు. ఇందులోని లైవ్ డమాన్స్ట్రేషన్ స్టేషన్లో భాగంగా సంక్లిష్టమైన జీవక్రియల శస్త్ర చికిత్సల గురించి గ్యాస్ట్రిక్ బైపాస్ ల గురించి, లైవ్ డమాన్ స్టేషన్ తో బాటు ఆంటీ సీయోలిసిస్ హెర్నియా తదితర శస్త్ర గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిపుణుల సర్జికల్ టీము తదితర డాక్టర్ల మాట్లాడారు. ఈ అకాడమిక్ సెషన్ లో సింగల్ పోర్టు సర్జరీ మెటబాలిక్ సర్జరీ ట్రాన్సరల్ థైరాయిడమిక్రి ఐవి న్యూట్రిషన్ యాంటీ ఏజింగ్ ట్రీట్మెంట్, హార్ట్ బార్ చికిత్స విధానాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎస్ రాజకుమార్, డాక్టర్ కల రావు డాక్టర్ కే ఎల్ ధర్మేంద్ర డాక్టర్ వెంకటేష్ డాక్టర్ రాజకుమార్ డాక్టర్ శ్రీ ఆర్ వాసుదేవరావు రఘుపతి డాక్టర్ అశోక్ పాల్గొన్నారు. డాక్టర్ దుర్గాప్రసాద్ నేతృత్వంలోని ఐఎంఏ వైద్యుల బృందం పాల్గొన్నారు ఈ సంఘటన ప్రపంచ స్థాయికిత్స నైపుణ్యం చికిత్సలు తదితరాల గురించి అభ్యాసం శ్రేష్టతకు అంకిత భావానికి ప్రతిభమిస్తుంది. ఈ వర్క్ షాప్ ప్రపంచ స్థాయి నైపుణ్యాలకు వేదికగా నిలిచింది.

## అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన

### ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 18 (నినాదం):** ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని అదృశ్య ఆయుధం గా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జియో-స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుందని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుందన్నారు. నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ-మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ, ఎడారీకరణ, అటవీ నిర్మూలన అధ్యయనాలు, కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు. రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్-షేరింగ్ ప్లాట్ ఫాముల వంటి ఆధునిక అనువర్తనాలకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీలు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడానికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు. 1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ, వాటిని సరిగా నిర్వహించకపోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ-ఈ16 ద్వారా జరిగిన NISAR ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.

## బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

### టీపీసీసీ సభ్యులు, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**మహేశ్వరం ఆగస్టు 18 (నినాదం):** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడని, ఆయన సేవలు చిరస్మరణీయమని, టీపీసీసీ సభ్యులు రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పీడీత, బడుగు, బలహీన వర్గాల వీరత్వానికి, ధీరత్వానికి సర్వాయి పాపన్న ప్రతీకగా నిలిచాడని, మూడు వందల సంవత్సరాల క్రితమే పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు సుధాకర్ గౌ డ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు యాదయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, రమేశ్ గౌడ్, గణేశ్ గౌడ్, సత్యంగౌడ్, లాయక్అలీ, శ్రీరాములు, కేశవులు, తిరుమలేశ్, శివ, రాజేందర్, ప్రవీన్, వెంకటేశ్, శ్రీనివాసులు, చిన్న, రాజశేఖర్, రమేశ్, శ్రీకాంత్, వసంతకృష్ణ, మహేందర్, మల్లేశ్ గౌడ్, రాజేందర్ గౌడ్, రమేశ్, శ్రీనివాస్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలు త్వరలో పరిష్కరిస్తా..



**నాచారం, ఆగస్టు 18 (నినాదం):** నాచారం డివిజన్ శ్రీరాంనగర్ మరియు ఎరుకల బస్తిలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ సమస్యలు మరియు రోడ్ల విషయమై పర్యటించడం జరిగింది. ఇప్పటికే జరిగిన కొంతమేర రోడ్లు డ్రైనేజీలు కాకుండా ఇంకా కావాల్సిన డ్రైనేజీ నిర్మాణాలు అలాగే సిమెంటు రోడ్లను గుర్తించడం జరిగింది. తక్షణమే ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో అన్ని కాలనీలలో దాదాపుగా పనులు చేసుకుంటూ వచ్చాము ఇప్పుడు శ్రీరాంనగర్ మరియు ఎరుకల బస్తీలో తొందర్లోనే రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, ఏఈ వినీత్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, నాయకులు, కార్యకర్తలు మరియు ఎరుకల బస్తి, శ్రీరాంనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి



**అల్వాల్, ఆగస్టు 18 (నినాదం):** బడుగు. బలహీన. వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వేమూరి సాయిరాం గౌడ్‌తో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, రాజసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సూర్యకిరణ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

#### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**అల్వాల్, ఆగస్టు 18 (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో జరిగిన వేడుకలలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, నర్సింగ్ రావు, కిట్టు, నగేష్ నగేష్ గౌడ్,సూర్య ప్రకాశ్,భాచీ,శ్రీరామ్ యాదవ్, గణేష్ నాయక్ సిద్దులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడితే చర్యలు

### మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు 18( నినాదం):** ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి హెచ్చరించారు. చేవెళ్ల పట్టణంలో ప్లాస్టిక్ వినియోగంపై అధికారుల కఠిన హెచ్చరికలు జారీ చేశారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పలు దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నట్లు గుర్తించి రూ. 12వేలు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి జూట్ సంచులు, వస్త్ర సంచులు వాడాలని సూచించారు. వ్యాపారులు ప్లాస్టిక్ వాడితే జరిమానాలు, పునరావృతం చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**అల్వాల్, ఆగస్టు 18 (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఓల్డ్ ఆల్వాల్ ఐజి స్టార్ట్ దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి సీనియర్ నాయకుడు మల్లికార్జున గౌడ్, కార్తీక్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, అజయ్ రెడ్డి, అనిల్ యాదవ్, రవి కిరణ్, రామ్ సింగ్, మోయి సుజాత, కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ డైమండ్స్‌లో వ్యాన ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం):** నగరంలోని మలబార్ గోల్డ్ డైమండ్స్ లో సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన "వ్యాన " ను సోమవారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు ఆవిష్కరించారు. వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును, వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను 18, 22 క్యారెట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా వ్యానను సుందరంగా రూపొందించారు. వ్యాన అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదని, ఇది మహిళ స్ఫూర్తి అనేక చాయులకు ప్రశంస అని స్టోర్ ఇంచార్జి అక్షయ్ మీడియాతో వివరిం చారు. వ్యానలోని ప్రతి రత్నం, మహిళలోని బలం, దయ, వ్యక్తిత్వం కథను చెబుతుందన్నారు. వ్యాన ఆభరణాలు ధరించే మహిళల మాదిరిగానే, ప్రతి ఆభరణం నిజంగా ప్రత్యేకమైన తేజస్సును ప్రసరింపజేస్తుందన్నారు. ప్రతి ఫెస్టివల్‌లో భాగంగా వినియోగదారులు అన్ని రకాల రత్నాలు, అస్ కట్ వజ్రాల ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు పొందవచ్చున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# అందరి బంధువు పింగళి రమేష్

### గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కెడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ దంపతులు



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం) :** కరీంనగర్ జిల్లా డీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ రమాదేవి దంపతులు శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ముంజాల సంపత్ రమాదేవి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అజాతశత్రువుగా అందరి బంధువుగా పేరుపొందిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ తమ ఆహ్వానాన్ని మన్నించి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చినందుకు సంపత్ రమాదేవి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మచ్చలేని రాజకీయ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ అందరివాడు గా పేరు తెచ్చుకున్న రమేష్ భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రమేష్ దంపతులు సంపత్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

### పాపన్న ఆశయాలతో బహుజనుల

# అంతిమ లక్ష్యం రాజ్యాధికారం

### పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్



**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం):** కరీంనగర్ మండల కేంద్రంలోని నగునూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డితో కలిసి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల క్రితమే బహుజనుల రాజ్యాధికారం కోసం మొగల్ సామ్రాజ్యాధినేత ఔరంగజేబును ఎదిరించి దక్షిణ ఛత్రపతిగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న 20 కోటలని ను నిర్మించి గోల్కొండ ఖిల్లా మీద బహుజనుల చత్రపతి రాజుగా తెలంగాణ సామ్రాజ్యాన్ని ఏలినటువంటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న.. కానీ చరిత్ర వక్రీకరిస్తూ సర్దార్ సర్వాయి పాపన్నకు రావలసిన పేరు రాకపోగా కాళ్ల గర్భంలో కలిసిపోవడానికి కొంతమంది చరిత్రకారులు అయ్యారు... కానీ జగమెరిగిన సత్యం ఏంటంటే సర్దార్ సర్వాయి పాపన్న యొక్క ఆశయాలు ఇప్పటికీ బహుజనులను మేల్కొల్పుతూనే ఉన్నాయి సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని బహుజనులందరూ కూడా ఏకమై రాజ్యాధికారం దిశగా సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ ఎంపీటీసీ కాంటెస్టెడ్ కాండేట్ బండిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని కాపాడుతాం..

# మట్టి గణపతులను పూజిద్దాం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం రోజున యాదవ సంఘం ఆధ్వ ర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ కలిసి మట్టి గణపతి లను పూజించాలని గోడ పత్రికని కలెక్టర్ చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మట్టి గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి మల్లన్న యాదవ్, పాశం తిరుపతి యాదవ్, ఆసిరి తిరుపతి, కాల్వ రామచంద్ర యాదవ్, పెద్ది లక్ష్మణ్, మెరుగవన్, శ్రీకాంత్ యాదవ్, కాల్వ శ్రీకాంత్ యాదవ్, గాలిపల్లి నారాయణ, మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### బత్తుల శంకర్ బాబు, పట్టణ బీజేపీ అధ్యక్షులు

### హుస్నాబాద్‌లో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**హుస్నాబాద్ ఆగస్టు 18 (నినాదం):** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహు జన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు బీజేపీ పార్టీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని,ఈ సంద ర్భంగా ఆ మహావీరుడి చిత్రానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని బిజెపి పట్టణ అధ్య క్షులు బత్తుల శంకర్ బాబు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణాలో మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లిం ల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీను దారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడని, అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలా షాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న కు దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, ఇల్లందుల తిరుపతి, బూత్ అధ్యక్షులు బోసగిరి రాజేష్, వరికోలు నాగరాజు, పేరాల శ్రీనివాస్, నాయకులు వొద్దుల అశోక్, పచ్చిమట్ల శ్రీనివాస్, వేముల మధు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం) :** మాన కొండూరు మండల కేంద్రం లో సోమవారం రోజున సర్దా ర్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుక లను సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వ ర్యం లో ఘనంగా నిర్వహిం చారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతి థిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న ఊరు కొడితే ఏమి ఫలం ,పల్లె కొడితే ఏమి ఫలం కొడితే గోల్కొండ నే కొట్టాలని 17వ శతాబ్దంలోని దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. వారిలోని పోరాటపటిమని అనుసరించి రాజ్యాధికారం దిశగా గౌడ సోదరులు పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు . అనంతరంచర్ల బూత్కూర్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌడ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాములు గౌడ్ ఏరూకొండ లక్ష్మయ్య గౌడ్ ,ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,అరుకాల శ్రీనివాస్ గౌడ్, బండి మహేష్ గౌడ్ ,కత్తి తిరుపతి గౌడ్ ,దూలం తిరుపతి గౌడ్,కత్తి ప్రేమ్ గౌడ్ ,కత్తి నీలేష్ గౌడ్ ,దరిపెల్లి సంపత్, వాసన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం) :** సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో కౌండిన్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని సోమవారం రోజున కౌండిన్య యువత సభ్యులు మరియు చర్ల భూత్కూర్ గ్రామ గౌడ కులస్తులతో కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. విగ్రహా విష్కరణకు వచ్చిన ఎమ్మెల్యే గంగులకు కౌండిన్య యువత సభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న ఆశలు కొనసాగిద్దాం. జై సర్వాయి పాపన్న జై జై సర్వాయి పాపన్న. అంటూ నినాదాలు చేశారు. సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని. యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల వారికి సూచించా రు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు , కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, చర్ల బూత్కూరు మాజీ సర్పంచ్ ధబ్బెట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యామ్ సుందర్ రెడ్డి, కౌండిన్య యువత అధ్యక్షులు జక్కు అజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర ప్రణయ్ గౌడ్, కార్యదర్శి మూల బలరాం గౌడ్, కౌండిన్యా యూత్ సభ్యులు వద్లకొండ చందు, బుర్ర శ్రీకాంత్, కొట్టేపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం కులపెద్ద మూల లక్ష్మిరాజం గౌడ్ తోపాటు గౌడ సంఘం కులస్తులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు.. పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన బేతి గల్




### కలుషిత నీటితో గ్రామంలోని ప్రజలకు పచ్చకామర్లు

### కదిలిన ప్రభుత్వ వైద్యాధికారులు



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం) :** కలుషిత నీటిని తాగడం వల్ల ఆ గ్రామంలోని ప్రజలందరూ జాండీస్ వ్యాధితో (పచ్చకామర్లు) మంచం బారిన పట్టారు. వీణవంక మండలంలోని బేతికల్ గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు గత కొద్ది రోజుల క్రితం కలుషితమైన మిషన్ భగీరథ నీళ్లను తాగడం వలన గ్రామంలో ప్రతి ఇంటికి జ్వర పీడితులు ఎక్కువగా అయిపోయి తీవ్ర ఇబ్బందులతో అల్లాడిపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉన్నత అధికారులు బేతిగల్ గ్రామ బాటన పట్టారు. వరంగల్ రీజినల్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ అధికారి కృష్ణారావు తోపాటు జిల్లా వైద్యాధికారి వెంకటరమణ గ్రామంలో పర్యటించి జ్వర పీడితులను పరామర్శించడంతో పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న మంచినీటి నమూనాలను తీసుకొని లేబరేటరీలకు వైద్య పరీక్షల నిమిత్తం పంపించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నీరు కలిసితం కాకుండా వేడి ఆహారం తీసుకోవాలని, అదేవిధంగా వేడి చేసిన నీటిని తీసుకోవడం శ్రేయస్కరమన్నారు. గ్రామంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారం రోజుల పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గ్రామంలోని పరిస్థితిపై ఆరా తీసి జరపీడుతులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా అధికారులకు సూచించారు.

# జమ్మికుంటలో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం):** సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి ఆరెల్లి మల్లయ్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ .జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి. డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేశిని కోటి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించాము సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ బీసీ బహుజన కులాలను అణచివేస్తున్న సందర్భంలో భూస్వాములు పెత్తందారులుపై సర్దార్ సర్వాయి పాపన్న తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరినీ ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆయన ఆశయ సాధనను స్ఫూర్తిని మనం తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వాయి పేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఇట్టి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్. మండల అధ్యక్షుడు పరశురాం.మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న గూడెపు సారంగపాణి. హమాలి సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. శ్రీపతి నరేష్. పొన్నగంటి సారంగపాణి. దేశిని రాధా సదానందం. నాయకులు పూదరి రేణుక శివ తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి. బొంగొని సదానందం . సట్ల చిరంజీవి. చిలుముల రామస్వామి. వోజ్జ శీను . రామచంద్రం సంపత్ . యూత్ నాయకులు సునీల్ ఖలీల్ శివకృష్ణ . మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ నేత పూదరి శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 18 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షుడు పరశురామారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి దేశిని కోటి పొనగంటి మల్లయ్య పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ సేవలు మర్చిపోలేనివని ఆయన వీరత్వాన్ని ప్రతి ఒక్కరు ఆచరిస్తూ ముందుకు పోవాలని అన్నారు. తన పుట్టినరోజును తనపై అభిమానంతో కాంగ్రెస్ నేతలు జరపడం సంతోషంగా ఉందని నా పుట్టినరోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేశిని సదానందం మండల మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న మహిళా కాంగ్రెస్ నేత పిడుగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

### పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించిన బీజేపీ నాయకులు

### మాజీ మేయర్ వై.సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన చక్రవర్తి వీరుడని, పోరాట యోధుడిని బిజెపి నాయకులు- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఒక పోరాట యోధున్ని స్మరించుకోవడం అంటే వారు చూపిన త్యాగాలను స్మరించు కోవడమేనని పాపన్న గౌడ్ చరిత్రను మరువలేమని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ లోని రేకుర్తి చౌరస్తా మరియు అల్గునూర్ మానేరు వంతెన పై గల పాపన్న గౌడ్ విగ్రహాలకు.. మాజీ కార్పొరేటర్లు, బిజెపి నాయకులు మరియు గౌడ సంఘం నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ, అణగా రిన వర్గాలు.. పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్రను మరువకుండా భావితరాలకు వారి పోరాట పటిమను తెలియజే యాలన్నారు. గొప్ప వీరులను ఎన్నిసార్లు పూజించినా తప్పు లేదన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి.. కులవృత్తులను కాపాడుకోవడానికి పీడిత ప్రజల కోసం గోల్కొండ నవాబులపై పోరాటం చేసిన వీర యోధుడు పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. గోల్కొండ ఖిల్లా పై జెండాను ఎగురవేసి.. అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా చూసిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుధగోని మాధవి-కృష్ణ గౌడ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, గౌడ సంఘం నేతలు- స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాస్, ఎల్లయ్య, సత్యం, వేంకటేశం, నేరెళ్ల అజయ్, మాజీద్ మరియు బీజేపీ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, బండారి గాయత్రి, సుమన్ గౌడ్, మహేష్, బాలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.




### అపరిచితుల వ్యక్తుల పట్ల

# విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

### హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి



**హుస్నాబాద్ ఆగస్టు 18 (నినాదం) :** హుస్నాబాద్ కృష్ణవేణి మాంటిస్సోరి హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు హుస్నాబాద్ షీ టీం బృందం అవగా హన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, మన సంక్షిప్త సమాచారం ఎట్టి పరిస్థి తుల్లో ఇవ్వవద్దని, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లు స్వీకరించవద్దని, ఎవ రైనా వేధింపులకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందిం చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అలీ మహమ్మద్, షీ టీం బృందం స్వప్న, క్రిష్ణ , పాఠశాల డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కోరపల్లిలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

### హాజరైన జమ్మికుంట పట్టణ సీఐ

### పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదీ

### మొక్కలు నాటిన సిఐ రామకృష్ణగౌడ్



**జమ్మికుంట, ఆగస్టు 18,(నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు పాపన్న స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని ఆయన తెలిపారు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు దోరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ఉపాధ్యాయులు బలరాం కుమారి స్పందన విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులు

## బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్



**మిర్యాల గూడ ప్రతినిధి (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమాన్ని పెద్ద శ్రీనివాస్ గౌడ్, గుండు శ్రీరాములు గౌడ్ అధ్యక్షతన జరిపించడంలో భాగంగా ఆహ్వానితులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మాట్లాడుతూ అన్ని సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు పాపన్న గురించి మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే దోపిడి వర్గాలను అణిచివేసి ఎదిరించి రాజ్యాన్ని స్థాపించారు అలాంటి మహానుభావులు అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాల కు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పక్కన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ భవనం లో జయంతి వర్ధంతి కార్యక్రమాలు జరుపుతూ, మరియు అన్ని కులాలకు సంబంధించిన చరిత్ర గల మహానుభావుల వారి కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ పాల్గొంటుందని పత్రికా ద్వారా తెలియజేశారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో భాగంగా, ఈశ్వరాచారి, మహేష్ గౌడ్, తోట వెంకటేశ్వర్లు, సామాజికవేత్త డాక్టర్ రాజు, బాసాని గిరి, దైద సత్యం, దుర్గయ్య , రవి నాయక్, బడుగు బలహీన వర్గాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు నివాళులర్పించారు..

### బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం

# పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న

## -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు( 18 నినాదం) :** బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సోమారం సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్డులో గల విగ్రహానికి వద వేసి నివాళులు అర్పించి ఘనంగా వారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయులపై పోరాడిన యోధులు ... మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్ . ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు. మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు.మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , మరియు బ్రదర్స్ పాల్గొన్నారు..

# రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తాం

**నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి**

**పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి సీఎం ప్రత్యేక చొరవ**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి (నినాదం):** రామప్ప, లక్నవరంను అభివృద్ధి చేస్తూ, రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామములో 37 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎకో ఎత్నిక్ విలేజ్, డెవలప్మెంట్ వర్క్స్ ఫౌండేషన్ స్టోన్ ను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప, లక్నవరం, మేడారం సమ్మక్క సారలమ్మ, బోగత జలపాతం, బ్లాక్ బెర్రీ, దట్టమైన అటవీ ప్రాంతాలలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇప్పటికే పలు రకాల పనులను పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి సమీపంలో చేతివృత్తుల వారు వారి వృత్తి పనులను చేసుకొని అమ్మ కానికి వీలుగా 37 కోట్ల రూపాయలతో పర్యాటక స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో పాటు హ్యాపీ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్పలో 13 కోట్ల రూపాయలతో ఐర్లాండ్ పనులను చేపట్టడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పర్యటక హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు. లక్నవరంలో మరో రెండు ఐలాండ్ పనులను చేపట్టడమే కాకుండా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. సంవత్సరం జనవరి మాసంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం ప్రాంతంలో భక్తుల సౌకర్యం కోసం శాశ్వత పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, వాటికి సంబంధించిన పనులను త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. మేడారం జాతరలోని జంపన్న వాగు పై భక్తులకు అనుకూలంగా ఐదు కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ములుగు ప్రాంతాన్ని అభివృద్ధిలో పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రం నుండి నిధులు తీసుకురావడమే కాకుండా కేంద్రం నుండి నిధులను తీసుకువచ్చి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ములుగు జిల్లాలు పూర్తిస్థాయిలో పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి శివాజీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలి

**ప్రతిరోజు మండలాల వారిగా స్టాక్ వివరాలను పంపించాలి**

**జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఆగస్టు 18 (నినాదం):** జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు సోమవారము కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించి జిల్లాలో యూరియా లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తనకు మండల వారిగా స్టాకు వివరాలపై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సహకార సంగం, మార్క్ ఫెడ్, ప్రైవేటు డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడితే పోలీస్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలతో అధికంగా విక్రయించిన దుకాణాల జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతరాష్ట్ర సరిహద్దు కాళేశ్వరం వద్ద పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని యూరియా ఇతర రాష్ట్రాల కు తరలించకుండా పటిష్టమైన తనికీలు చేయాలని తెలిపారు. రైతులు ఆధుర్దా పడొద్దని సరిపోను నిల్వలున్నాయని తెలిపారు. అవసరం మేరకు తీసుకోవాలని, ముందస్తుగా తీసుకుని నిల్వ పెట్టుకోవడం వల్ల కొరత వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడ యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం



**నర్సంపేట, ఆగస్టు 17(నినాదం):** రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని,ప్రజా పోరాటాలు సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం గటికే జమున అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో రైతులకు కావలసిన ఎరువులు రుణాలు సమకూర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించకుండా వైఫైల్యం చెందాయన్నారు. ఈ క్రమంలో రైతాంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. కొంతమంది దళారులు దొడ్డి దారిన ఎక్కువ ధరకు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు కలగజేసుకొని రైతులకు యూరియా కేటాయించాలని,లేని ఎడల పోరాటాలను చేయాలని కార్యకర్తలకు రమేష్ పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాయబ్ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు,నాగెల్లి కొమరయ్య,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, బుడిమే సురేందర్,అల్లి సాబ్, కర్నే సాంబయ్య,మార్త నాగరాజు, బత్తిని కుమారస్వామి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 18(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట, నెక్కొండ, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి మండల కేంద్రాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం మండల కేంద్రంలో అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపిపి మండల కమిటీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ విభాగం, ఎస్సి సెల్,ఎస్టీ సెల్, బీసీ,సెల్ మైనారిటీ సెల్ విభాగం నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి



**భూపాలపల్లి ఆగస్టు 18 (నినాదం):** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా ఘనంగా నిర్వహించా రు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని పలువురు నాయకులు కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత సంఘం కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులు

**టాటా కన్సల్టెన్సీ ద్వారా ఖచ్చితమైన ప్లేస్మెంట్**

**10వ తరగతి, ఇంటర్, బి.టెక్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం) ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఎ.టి.సి గోడ పత్రికను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ రమేశ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలోని ఐ.టి.ఐ కళాశాలలో ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు ఆగస్టు 28 వరకు అవకాశం కలదని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అన్ని ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట ప్రాంతంలో ఐ.టి.ఐ కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ చేయకున్నా నేరుగా కళాశాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకొని సీటు పొందవచ్చన్నారు. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగా వకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (34 సీట్లు), బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (5 సీట్లు), ఇంజనీరింగ్ డిజైన్ (10 సీట్లు), అడ్వాన్స్ సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ (1 సీటు) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(8 సీట్లు) ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు ఐ.టి.ఐ కి సంబంధించి డ్రాఫ్ట్ మెన్ సివిల్ 9 ఖాళీలు, కంప్యూటర్ ఆపరేటర్ 29 సీట్లు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు.ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లేదా ఇంటర్మీడియర్, బి.టెక్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకొని సీట్లు పొందవచ్చని అన్నారు.కోర్సు పూర్తి అయిన తర్వాత టాటా కన్సల్టెన్సీ వారు ప్రాంగణ నియామకాలు చేసుకుంటారని అందువల్ల వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అమ్మవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ బాబు తో పాటు జిల్లా లేబర్ ఆఫీసర్ బి.వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జానీ పాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- ఎల్లంపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి**



**దోర్నకల్/మరిపెడ ఆగస్టు 18(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు.ఎల్లంపేట గ్రామంలో గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గౌడ సంఘం వారు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు..నిరంకుశ పాలనకు ఎదురొడ్డి,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక,రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో రాంబాబు,గండి వీరభద్రం,గండి వెంకటేష్,గండి పుల్లయ్య,గండి మహేష్,గండి శోభన్, తాళ్లపల్లి రఘు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 24న బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (నినాదం):** ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు - కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ - కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ పిలుపునిచ్చారు. సోమవారం కిరణ్ అధ్యక్షతన బాతాళ రాజన్న భవన్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చార్వాక , తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కును సైతం పాలకులు కాలరాస్తున్నారని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయిన ఆదివాసీలు అభివృద్ధి మాత్రం చెందడం లేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల వైఫల్యమే అని అన్నారు. మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, విద్యార్థి మేధావి మహిళా ప్రజా సంఘాల నాయకులు24న జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

**-పూజలు నిర్వహించిన దాత పందెం అలివేలు సుఖేందర్**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (నినాదం)** వనపర్తి జిల్లా ఏదుల మండలం గుండ్యా వాల్యానాయక్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గణపతి యంత్ర ప్రతిష్టాపన, శ్రీరామలక్ష్మణసీతా ఆంజనేయస్వామి నవగ్రహాలు, నాభిశిల ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. జయాధిహోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు అర్చకులు లక్ష్మీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో 11 మంది పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభాన్ని ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా ప్రతిష్ఠింపజేశారు. ధ్వజస్తంభ దాత ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే మేఘారెడ్డి అనుచరులు పందెం అలివేలు సుఖేందర్ రెడ్డి, పందెం శ్రేష్ఠచందన్ రెడ్డి, పందెం శ్రీలక్ష్మి జైపాల్ రెడ్డి, పందెం సుబ్బారెడ్డి కుటుంబీకులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ధ్వజస్తంభ దాతల కుటుంబీకులను ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామి,వైస్ చైర్మన్ తుకారం, తులసీరామ్ తోపాటు కమిటీ సభ్యులు తాండ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్మారెడ్డి, శశికళ, దేవేందర్ రెడ్డి, యశోద, ప్రియాంక, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ జానకిరామ్ యాదవ్, బి.రామ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, పరశురాం, ఆర్ఎంపీ డాక్టర్ శేఖర్, ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్, గువ్వల హుస్సేన్,రాజాపూర్ కాటమోని రాము యాదవ్, మొగిలి రాజు, బీచుపల్లి, జీవీన్ తాండ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు



## ఎరువుల కోసం రైతుల ఆందోళన, ధర్నా



**ఎల్కతుర్తి ఆగస్టు 18(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హైవే రోడ్డుపైన రైతులు ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులు సకాలంలో అందించడం లేదని ఆవేదన చెందుతూ ధర్నా రాస్తారోకో చేశారు. ఈ సందర్భ ంగా రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎరువుల కోసం పాస్ బుక్కులు పట్టుకొని క్యూలైన్లో నిలబడే వాళ్లం అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనే ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ఎరువుల కొరత లేకుండా రైతులకు రైతు బంధుగా నిలిచి అండగా ఉన్నారు. రైతులు ఎరువుల కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి లేకుండా చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న పరిస్థితిలో మళ్లీ పాత కాలం మాకు గుర్తు చేశారు. ఎరువులో రామచంద్రా అని రైతులు అల్లాడే పరిస్థితి తీసుకొచ్చారు రైతుల పైన అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఎరువుల కొరత ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం రైతును రాజు చేస్తా అని సరిపడ ఎరువులు లేకుండా చేసిందని అన్నారు. బస్తాల కోసం క్యూ లైన్‌లో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడు తుంది నిలబడితే అరకొర ఒకటి రెండు ఇస్తే మరి ఎలా చల్లాలి సరిపోవడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. కెసిఆర్ హయా ంలో ఒక సీజన్ కు సరిపడే సరఫరా ముందుగా నిలువ చేసుకునే వారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అందించేవారు అని అన్నారు. ఓట్లేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఎరువుల బస్తాలు సరిపడ ఇవ్వడంలేదని ఆవేదన చెందారు ఇప్పటికైనా రైతుల పక్షపాతిగా నిలబడి ఎరువుల కొరత లేకుండా చూడాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా


# ముందస్తు చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్**



**మహబూబాబాద్ ఆగస్ట్ 18(నినాదం) :** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

## గాంధీ విగ్రహ ధ్వంసం అప్రజాస్వామికం



**కోదాడ,ఆగస్టు 18 (నినాదం):** నాగర్ కర్నూలు జిల్లా వనపర్తి పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అప్రజాస్వామీ కమని, అమాన వీయమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు సోమ వారం ఒక ప్రకటనలో ఖండించారు. సత్యం, ధర్మం, అహింస ఆయుధాలుగా రవి అస్తమిం చని బ్రిటిష్ సామ్రాజ్యపు దాస్య శంఖలాల నుండి భారతమాత చెర విడిపించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఈ అమానవీయ ఘటనను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సంబంధిత అధికారులు దుండగులను తక్షణమే గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### -కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి (ప్రతినిధి, ఆగస్టు18(నినాదం):** ప్రజావాణి అర్జీ లను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### -ఆసుపత్రికి తరలింపు



**పెద్దపల్లి (ప్రతినిధి, ఆగస్టు18 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాం పూర్ మండలం లోని కిష్టం పేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి సోమ వారం కలెక్టరేట్ లో ఆత్మహత్యాయత్నానికి ప్రయ త్నించాడు. బండి సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సం,రాలుగా పార్ట్ టైం స్వీపర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విద్యుత్ షాక్ తగిలి కాలు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రుతో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎం కి తరలించాం, చికిత్స పొందుతూ,అక్కడే మృతి చెందాడని.విధి నిర్వహణలో చనిపోవడంతో,తమ కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో,మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోవడంతో, ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటున్నారని,ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నాడు.అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగక పోవడంతో,ఆందోళన చెంది సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.హుటాహుటిన స్పందించిన అధికారులు 108 కి ఫోన్ చేసి సతీష్ ని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

## రేజంగ్ల రాజ్ కలశ యాత్రకు ఘనస్వాగతం పలికిన యాదవ శ్రేణులు



**సుల్తానాబాద్, ఆగస్టు 18(నినాదం):** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ని ర్వహిస్తున్న రేజంగ్లా రాజ్ కలశ యాత్రకు యాదవ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. 1962 భారత చైనా యుద్ధం లో 3వేల మంది చైనా సైని కులను ఎదుర్కొని 14మంది మందినిమట్టుపెట్టి దేశం కో సం ప్రాణత్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల స్మారకార్థం బీహార్ నుండి ప్రారంభమైన యాత్ర సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సుల్తానాబాద్ అఖిల భారత యా దవ సంఘం ఆధ్వర్యంలో రేజంగ్ల రాజ్ కలశ యా త్రకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మారం తిరుపతి, సందవేని రాజేందర్, టి.ఓదెలు, గంట రాములు, శీలారపు పర్వతాలు,మండల నా యకులు తాత సదానందం,కూకట్ల నాగరాజు, చి ట్టవేని సదయ్య,మేకల కార్తీక్,అవుల శ్రీనివాస్, ఆ సరి రాజయ్య, అనరి రాయమల్లు, మెంద శంకర య్య, పల్లె తిరుపతి,చంద్రశేఖర్,బండ తిరుపతితో పాటు అధిక సంఖ్యలో యాదవ సంఘం నాయకు లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

### ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ ఆగస్టు 18 ( నినాదం )** హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరం తరం కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం ఆయన హుజూర్నగర్ ప్రాంతీయ ఆసుప త్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మూడు కోట్ల 60 లక్షల రూపా యల వ్యయంతో నిర్మించనున్న ఓపి బ్లాక్ నూతన విభాగం, డయాలసిస్, పార్కింగ్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో ఆస్పత్రిలో నిర్మించిన డయాలసిస్ రక్త నిధి కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మిషన్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజక వర్గంలోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, మైనా ర్టీ, బీసీ వర్గాల ప్రజలకు విలువైన వైద్య సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధనవంతుడు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటుండగా, నిరుపేదల కు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతని తెలిపారు. హుజూర్నగర్ ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.గతంలో హుజూర్ నగర్ లో కేవలం చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండేదని, తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలోనే మాజీ ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో , వైద్య సదుపాయాల మెరుగునకు తాను తపస్సులా యజ్ఞం చేస్తున్నానని చెప్పారు. అంతేకాక నియోజకవర్గంలో విద్య ,వైద్యం, తాగునీరు, సాగునీరు, విద్యుత్, రహదారుల లో ప్రగతి సాధిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏడున్నర కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని ,నాలు గున్నర కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలు మంజూరు కాగా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని, నియోజకవర్గంలో నూతన రహదారుల ను మంజూరు చేయించామని, కృష్ణ, మూసి నదులపై కొత్త లిఫ్టులను మంజూరు తో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని ఈ పనులన్నీ కొనసాగుతున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ కోసం కొత్త సబ్ స్టేషన్ ల మంజూరుతో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గానికి ఐటీఐ తోపాటు, అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని మంజూరు చేయించామని, నాలుగు కోట్ల రూపాయలతో కొత్త బస్టాండును మంజూరు చేయించానని తెలిపారు. గరిడేపల్లిలో 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించామని, మట్టపల్లి మట్టపల్లి, జాన్ పహాడ్ పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 50 లక్షల రూపాయలతో గుట్ట వద్ద క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గరిడేపల్లిలో సైతం మంజూరు చేయించామని, గుట్ట వద్దకు రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిల్పాలన్నది తన తపనని చెప్పారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులను నింపి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయ మనోహరి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ ప్రవీణ్ , గైనకాలజిస్ట్ వనజ, ఆస్పత్రి వైద్యులు ,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## పాపన్న గౌడ్ జీవితం బహుజనులకు ఆదర్శప్రాయం

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 18(నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం బహుజను లకు ఆదర్శప్రాయంఅని పెద్దపల్లిజిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. వారి వా రసత్వాన్ని పుచ్చుకొని గౌడ బిడ్డ లు అన్ని రంగా ల ముందుఉండాలని పిలుపు నిచ్చారు.సోమవా రం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ స ర్వాయి పాప న్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనో జ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బ య్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ,మహ మ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రా జేశం హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సం ఘ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దా ర్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం బహుజనలకు ఆదర్శప్రాయమని, వారి వారసత్వాన్ని పుచ్చుకొ ని గౌడ బిడ్డలుఅన్ని రంగాల్లోముందుండాలని సూ చించారు. అలాగే వారి ఆశయ సాధనకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని కోరారు. పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొ న్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరు ణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్,మంద శివ గౌడ్,కొయ్యడ వెంకటేష్ గౌడ్, అం తటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీని వాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్, తో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో మండల కాంగ్రెస్ నాయకులు



**ధర్మారం ఆగస్టు 18 (నినాదం):** శ్రీ మదేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు విచ్చేసిన మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రూప్ల నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి , మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గంధం మల్లయ్య, మాజి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్త నర్సింహులు , మండల సీనియర్ నాయకులు చింతల జగన్మోహన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొగాల తిరుపతి , రేవంత్ అన్న అభిమాని ఓరేం చిరంజీవిని శాలువాతో సత్కారించారు. నాయకులు తో పాటు గ్రామా అధ్యక్షులు నూనె మల్లేష్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ పోలుదసారి సంతోష్ ధర్మకర్తలు సాగంటి సంతోష్ కుమార్ మాజీ సర్పంచ్ సాగంటి తార - కొండయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముత్యాల వీరస్వామి మహిళా అధ్యక్షురాలు సోగాల మీనా మరియు మోతే రవి జక్కుల సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో కౌటాల మండలం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్యఅతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ బహుజన వీరుడు గౌడ కులస్తుల ఆత్మ ప్రతీక అని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ క్రమంలో గౌడ కుల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు



పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో కరెంటు లేదు నీరు లేదు

**ధర్మారం ఆగస్టు 18 (నినాదం) :** మండలంలోని రెచ్చపెల్లి గ్రామంలో గత శనివారం రోజునుండి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి ఆ గ్రామంలో కరెంటు సరఫరా లేక గ్రామం లోకి వచ్చే నీటి సరఫరా కూడా ఆగిపోయింది దీంతో గత మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు మండల అభివృద్ధి అధికారికి మరియు పంచాయతీరాజ్ అధికారికి, విద్యుత్ అధికారి అసిస్టెంట్ ఇంజనీర్ కు, గ్రామ పంచాయతీ సెక్రెటరీకి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్ రెడ్డిని వివరణ కోరగా వరుసగా సెలవులు రావడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతు చేయడం ఆలస్యమైందని ఈరోజు మరమ్మతులు పూర్తిచేసి సరఫరాను కొనసాగిస్తామని అన్నాడు.

## గోడు విని... గోస తీర్చండి

### -ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువ



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 18(నినాదం):** నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదుదారులు పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పై ఆధారపడి రైతులు, మత్స్యకారులు జీవించేవారని, కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, తనని జిల్లాలోని కాసిపేట/ ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టడానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**మంథని టౌన్ ఆగస్టు 18 (నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవం సామాజిక, రాజకీయ, సమానత్వ సాధన కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అ యిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొఘలు సామ్రాజ్య నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు అని అన్నారు.మొఘలు రాజులు వారు విధించినటు వంటి పన్నులు హింసించిన తీరుపై సర్దార్ పాపన్న తిరుగుబాటు చేశారా అని అన్నారు. బడుగు బలహీన వర్గాలను కలుపు కొని గోల్కొం డ కోటపైన బహుజన జండా ఎరవేసి గోల్కొండ కోటను ఆస్థానంగా ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట నుండి పరిపాలన చేశారని అన్నారు. అనేక కోటలను సామంత రాజులను జయించి బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసిన బహుజన ముద్దుబిడ్డ అని తెలిపారు.ఆ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఆర్ల నాగరాజు,రాజిరెడ్డి, టి.రాజు, పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్, పోన్నం చంద్రయ్య పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో దివాకర్ రావు పర్యటన



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు18( నినాదం):** భారీ వర్షాల తో నీటిమయమైన హమాలివాడ, టు టౌన్ ప్రాంతంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పర్యటించారు.ఇండ్లలోకి నీరు చేరి, విషసర్పాలు చేరడంతో భయ భ్రాంతులకు గురి అయి ఇబ్బంది పడ్తున్న ప్రజలను కలిసి అక్కడి ప్రమాదకర పరిస్థితులను తెలుసుకుని కమిషనర్ తో మాట్లాడారు. తక్షణమే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలోకి చేరిన నీరు తీసివేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుని, డ్రైనేజీ ల్లో ఉన్న చెత్త తక్షణమే తొలగించి నీరు రోడ్లపైకి ఇండ్లలోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.వరద తగ్గగానే వైరల్ ఫివర్స్ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి బ్లీచింగ్ పౌడర్ మరియు దోమల నివారణకు స్ప్రే చేయాలని పేర్కొన్నారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన బీఆర్ఎస్ శ్రేణులు,పట్టణ యువత ప్రజలకు అందుబాటు లో ఉంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.


## రైతులకు అధికంగా 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు18(నినాదం):** రైతులకు గత సంవత్సరం కంటే అధికంగా 6వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్,ఏ.టి.సి.ఐ.టి.ఐ సీట్ల లభ్యత,టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు.మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని,రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల,ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు.రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని,అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామనీ అన్నారు.ఆసిఫాబాద్,మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని,ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని,1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు.ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని,ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు.పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని,మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని,మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని,ఇసుక,మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని,మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని,మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని,నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని,దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు.పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని,డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐ.టి.ఐ,ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని,ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని,ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా,2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,వివిధ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## 23, 24 తేదీలలో రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు



**నినాదం కాగజ్ నగర్ :** రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను రెబ్బెన మండలం గోలేటి లోని సింగరేణి పాఠశాల మైదానంలో ఈనెల 23 24 తేదీల్లో నిర్వహించ నున్నట్లు బాల్ బ్యాడ్మిం టన్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్త పల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాగజ్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుండి 28వ తేదీ వరకు తమిళనాడులోని దిండిగల్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టును ఎంపిక చేసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల పురుషులు, మహిళలకు సంబంధించిన 20 జట్లు హాజరు కానున్నాయని, ఇందుకు గాను గోలేటిలో పకడ్బంధీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు గోలేటిలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. పోటీల విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో అసోషియేషన్ కార్యదర్శి ఎస్ తిరుపతి. చీఫ్ ప్యాట్రన్ ఆర్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కె భాస్కర్, సంయుక్త కార్యదర్శులు ఎం వెంకటేశ్వర్లు, సాంబశివరావు పాల్గొన్నారు.

# జనహృదయ నేత.. అంగిడి రాజేష్



**ఎమ్మెల్యే ఆశీస్సులతో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న రాజేష్**

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 18(నినాదం):** ప్రజలు పిలిస్తే పలికే సేవకుడు, ప్రజాదారణ పొందిన నాయకుడు, ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకుంటూ ప్రజలలో ఒక్కటైన జనహృదయ నేత అంగిడి రాజేష్. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఆర్కే 6 గుడిసెలు 5వ వార్డుకు చెందిన ఆయన ప్రజల కష్టం వచ్చిందని తెలిస్తే మన మంది అని తేడా లేకుండా ప్రజల కోసమే పని చేస్తాడు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. యువ నాయకుడు ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సేవలో ముందుకు సాగుతున్నాడు. అతి చిన్న వయస్సు ఉన్న ఆయన ఎలాంటి పదవులు లేకున్న ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తున్నాడు. స్థానికంగా ఏ కార్యక్రమం చేసిన ఆయన తనకు తోచినంత సహాయం చేస్తు ముందుంటాడు. ఎమ్మెల్యే ఆశీస్సులతో రానున్న రోజుల్లో రాజకీయల్లో తనదైన ముద్ర వేయడానికి ముందుకు వస్తున్నాడు రాజేష్. ఆయనపై ప్రత్యేక కథనం

**సింగరేణి సీఎండీ దృష్టికి..**
శ్రీరాంపూర్ లోని ఆర్కే 6 ఏరియాలో సింగరేణి స్థలంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించారు. సింగరేణి స్థలంలో ఏర్పాటు చేయడంతో సంస్థకు చెందిన అదికారులు పనులు అడ్డుకున్నారు. దీంతో రాజేష్ సింగరేణి సీఎండీ బలరాం దృష్టికి పలు మార్లు తీసుకెళ్లాడు. సీఎండీ సానుకూలంగా స్పందించడంతో పనులు ప్రారంభించారు. వాటర్ ట్యాంకు ఏర్పాటుతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడంతో స్థానికులు రాజేష్ కు అభినందనలు తెలిపారు.

**అభివృద్ధి పనులు..** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుంచి 5 వార్డులో రూ.16 లక్షల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేయించాడు. రూ.10లక్షలతో పనులు కొనసాగుతున్నాయి. రూ.20 లక్షలతో పనులు టెండర్ దశలో ఉన్నాయి. దీంతో 5 వ వార్డు అన్ని వార్డులకు ఆదర్శంగా నిలుస్తోంది.

**దశాబ్దాల ఇళ్ల పట్టాలు కళ నెరవేరబోతోంది..**
**- రాజేష్, శ్రీరాంపూర్**

ఎన్నో ఏళ్ల నుంచి సింగరేణి స్థలంలో నివాసం ఏర్పరుచుకున్న వారికి గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో విఫలమైందని అంగిడి రాజేష్ పేర్కొన్నారు. 5వ వార్డు ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించిందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల సమస్యను పలుమార్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అటవీశాఖ అనుమతులు రాగానే ఇళ్ల పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే మాట ఇచ్చాడు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారికి ఇళ్ల పట్టాలు కళ త్వరలో నెరవేరబోతోందని పేర్కొన్నారు.











# క్రష్ కేంద్రంలో పిల్లల సంరక్షణ సేవలు

**పల్నా పథకం ద్వారా జిల్లాలో 25 డే-కేర్ కేంద్రాలు**
**మొదటిసారి జగ్గన్నపేట క్రష్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నం**
**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి (నినాదం):** క్రష్ కేంద్రాలు పిల్లల సంరక్షణ సేవలను అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పగట పూట తమ పిల్లలను చూసుకోలేని తల్లిదండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం జగన్నపేట గ్రామంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అంగన్వాడి, డే కేర్ కేంద్రాన్ని ఆమె ప్రారంబించారు. అనంతరం రూ.15 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సరైన క్రష్ కేంద్రాలు లేకపోవడంతో తరచుగా, మహిళలు బయటకు వెళ్లి పని చేయడానికి ఇబ్బందిగా మారిపోయిందని, తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ, రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రష్ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రేష్ సౌకర్యాలను అందించబడుతాయని పోషకాహార, పిల్లల ఆరోగ్యం, పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ కేంద్రాలు అందిస్తాయని తెలిపారు. జిల్లాలో ములుగు, తాడ్వాయి, ఏటూరు నాగారం వెంకటాపురం (04) ఐ సి డి ఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకం ద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తల్లి తండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి టి. రవి, తెలంగాణ స్టేట్ లీడర్ మొబైల్ క్రష్ మాణికప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ మొబైల్ క్రష్, రాంప్రసాద్, సీడీపీఓ ములుగు కె.శిరీష, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఆగస్టు 18(నినాదం) :** సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యా నికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పట్టణ అద్యక్షులు దూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క్ రాజు గౌడ్, పురుషోత్తం ,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బిసి సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.




NINADAM CINEMA

# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ




కొలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్ల÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ-వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ప్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్ల÷నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాథం అండ్ సన్స్' అనే -టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు- ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ -టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమా -టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటించబోతున్నారట.

# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి




టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగ పతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలో వర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.



# కొదమసింహలో ఆ ఏమోషన్ లేదు



ఆనాటి చిరు చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివే శాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్ చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమసింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవుతుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.


# రాజమౌళి చేతుల మీదుగా రావు బహద్దూర్ టీజర్



టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. 'రావు బహదూర్' అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.'అనుమానం పెనుభూతం' అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

**ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం**



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు నాటు' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీక్రి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెదవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు నాటు' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787